నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నిజామాబాద్-కామారెడ్డి
1
శనివారం | జనవరి 04, 2025 | www.navatelangana.com

మంజీర కళాశాలలో నేడు మెగా జాబ్ మేళా



నవతెలంగాణ-కామారెడ్డి

కామారెడ్డి జిల్లా కేంద్రంలోని మంజీరా డిగ్రీ కళాశాలలో శనివారం మెగా జాబ్ మేళా నిర్వహిస్తున్నట్టు కళాశాల చైర్మన్ కేసిరెడ్డి గురువేందర్ రెడ్డి తెలిపారు. శుక్రవారం కళాశాలలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎంఎస్ఎన్ లాబోరెటరీ సుమారు 200 ఉద్యోగాల కోసం జాబ్ మేళాలను నిర్వహిస్తున్నట్టు పేర్కొన్నారు. ప్రతి సంవత్సరం మాదిరిగా ఈ సంవత్సరం మంజీర కళాశాలలో టస్క్ ఆధ్వర్యంలో మెగా జాబ్ మేళాను నిర్వహిస్తున్నామని, ఈ జాబ్ మేళాకు అర్హత కలిగిన అభ్యర్థులు ఈ అవకాశాల్ని వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ కె.సత్యనారాయణ, డైరెక్టర్ సురేష్ రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ రహీంధర్, సరఖాన్, నవీన్, జీవన్, బాబర్ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు భద్రతపై అవగాహన



నవతెలంగాణ-కామారెడ్డి

జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాల సందర్భంగా కామారెడ్డి మున్సిపల్ పరిధిలోని నరసన్నపల్లి వద్ద గల విద్యా నికేతన్ స్కూల్‌లో రోడ్డు భద్రతపై 850 మంది విద్యార్థులకు జిల్లా రవాణా శాఖ అధికారులు శుక్రవారం అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రవాణా అధికారి కే శ్రీనివాస్‌రెడ్డితో పాటు మోటార్ వాహన తనిఖీ అధికారి నాగలక్ష్మి, సహాయక మోటార్ వాహన తనిఖీ అధికారులు, ట్రాన్స్‌పోర్ట్ కానిస్టేబుల్స్ తదితరులు పాల్గొన్నారు.

మానవ హక్కుల పరిరక్షణలో పోలీసుల పాత్ర ఎంతో కీలకం

- విధి నిర్వహణలో ప్రలోభాలకు గురికావొద్దు
- పోలీస్ వ్యవస్థలో డిగ్నిటీ ముఖ్యం
- రాష్ట్రంలోనే 7వ బెటాలియన్ ట్రైనింగ్ సెంటర్‌కు మంచి గుర్తింపు
- ఇంచార్జి సీపీ సీహెచ్ సింధూశర్మ


మాట్లాడుతున్న ఇంచార్జి సీపీ సింధూశర్మ

నవతెలంగాణ-డిచ్‌పల్లి

మానవ హక్కుల పరిరక్షణలో పోలీసుల పాత్ర ఎంతో కీలకమని, విధి నిర్వహణలో ఎలాంటి ప్రలోభాలకు గురికావొద్దని ఇంచార్జి సీపీ సీహెచ్ సింధూశర్మ అన్నారు. రాష్ట్రంలోనే 7వ బెటాలియన్ ట్రైనింగ్ సెంటర్‌కు మంచి గుర్తింపు ఉందని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రత్యేక పోలీస్ 7వ బెటాలియన్ డిచ్‌పల్లిలో శుక్రవారం ఎస్సిటిపిసిఎస్ (టీజీఎస్పి) 2024 బ్యాచ్ దీక్షాంత్ పరేడ్ (పాసింగ్ అవుట్ పరేడ్) ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఇంచార్జి సీపీ సిహెచ్.సింధూశర్మ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 9 నెలల పాటు శిక్షణ పొంది పాసింగ్ అవుతున్న సందర్భంగా ప్రతి ఒక్కరికీ అభినందనలు తెలియజేశారు. రాష్ట్రంలో శాంతిభద్రతలను కాపాడే విషయంలో పోలీసు పాత్ర ఎంతో కీలకమైనదని, పోలీసుశాఖ క్షేత్రస్థాయిలో విధులు నిర్వర్తించే సిబ్బంది పాత్ర ఎంతో ముఖ్యమైనదని అన్నారు. విధి నిర్వహణలో వారి వ్యవహార శైలి చక్కగా ఉన్నప్పుడే ప్రజల్లో పోలీసులంటే గౌరవం పెరుగుతుందని, విధి నిర్వహణలో ఎలాంటి ప్రలోభాలకు గురికావొద్దని పేర్కొన్నారు. చట్టం ముందు అందరూ సమానమని, కుల, మత, ధనిక, బీద అనే తారతమ్యాలు లేకుండా విధులు సక్రమంగా నిర్వర్తించాలని సూచించారు. పోలీసు వ్యవస్థలో డిగ్నిటీ పాత్ర ఎంతో ముఖ్యమైనదని వివరించారు. ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రజల మనోభావాలకు భంగపర్చకుండా వారి మన్ననలు పొందాలన్నారు. పోలీసు వ్యవస్థలో పని చేసే మనమందరం కూడా పబ్లిక్ సర్వెంట్లమని మరిచిపోకూడదని పేర్కొన్నారు. మన జీతాలను ప్రజలు కట్టే వివిధ పన్నుల రూపంలో ప్రభుత్వానికి చెల్లించినవి, వాటినే ప్రభుత్వం మనకు జీతభత్యాల రూపంలో మనకు ఇస్తుందని గుర్తు చేశారు. మానవ హక్కుల పరిరక్షణలో పోలీసుల పాత్ర ఎంతో కీలకమైనదని, ప్రతి ఒక్కరూ అంకితభావంతో విధులు నిర్వహించి ప్రజలకు సేవ చేయాలని సూచించారు. మంచి నడవడికతో పోలీసు ప్రతిష్టను పెంపొందించటానికి కృషి చేయాలని అన్నారు. 7వ బెటాలియన్ ట్రైనింగ్ సెంటర్‌కు రాష్ట్రంలోనే శిక్షణ ఇవ్వటంలో మంచి ప్రాముఖ్యత కలిగి ఉందని పేర్కొన్నారు. ఇందుకు గాను బెటాలియన్ కమాండెంట్ సత్యనారాయణ, ట్రెయినింగ్ స్టాఫ్ అందరినీ ప్రత్యేకంగా అభినందించారు.

కమాండెంట్ సత్యనారాయణ మాట్లాడుతూ.. 7వ బెటాలియన్ 2002 సంవత్సరంలో ట్రైనింగ్ సెంటర్‌గా గుర్తించబడి ప్రస్తుతం 14వ బ్యాచ్ పాసింగ్ అవుట్ పరేడ్ నిర్వహించటం ఎంతో గర్వకారణమన్నారు. ఈ బ్యాచ్‌లో (491) ఎసిసిటిపిసి రాచకొండ, మహబూబ్‌నగర్, జయశంకర్ భూపాలపల్లి వారిని కేటాయించగా వారిలో 463 మంది శిక్షణను పూర్తి చేసుకున్నట్లు తెలిపారు. అసిస్టెంట్ కమాండెంట్ కెపి. సత్యనారాయణ పర్యవేక్షణలో ఆర్ఎ త్రిముఖ్ ఆధ్వర్యంలో అవుట్డోర్ ఫ్యాకల్టీ, ఇండోర్ ఫ్యాకల్టీ నిత్యం కృషి చేసి ఎసిసిటిపిసిఎస్ అందరిని రాబోయే కాలంలో వచ్చే ఎలాంటి అవాంఛనీయమైన పరిస్థితులనైనా ఎదుర్కొనేలా తీర్చిదిద్దటం జరిగిందన్నారు. ఈ సందర్భంగా సింధూశర్మ చేతుల మీదుగా 9 నెలల పాటు శిక్షణలో అత్యుత్తమ ప్రతిభ కనబర్చిన ఎసిసిటిపిసిఎస్‌లకు ట్రోఫీలకు అందజేశారు. అదేవిధంగా 9 నెలల శిక్షణనిచ్చిన ట్రెనింగ్ సిబ్బందికి కూడా ముఖ్యఅతిథి చేతుల మీదుగా ప్రశంసపత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమాండెంట్ శరత్ కుమార్, కెపి.సత్యనారాయణ, అయ్యావారయ్య, అనుపమా, ప్రహ్లాద్, వసంత్‌రావు, ఆర్ఎస్సైలు, సిబ్బంది శిక్షణ పొందిన ఎస్ సిటిపిసిఎస్లు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. శిక్షణ పూర్తి చేసుకున్నవారిలో బెస్ట్ ఫైర్ జి.శివకృష్ణ, బెస్ట్ అవుట్ డోర్ అండ్ బెస్ట్ ఆల్‌రౌండర్ బి.రవి, బెస్ట్ ఇండోర్ కె. నవీన్‌కుమార్‌రెడ్డి, పరేడ్ కమాండర్ జి.నిరంజన్‌రెడ్డి అవార్డులు అందుకున్నారు.


పరేడ్ నిర్వహిస్తున్న పోలీసు కానిస్టేబుల్స్


హాజరైన శిక్షణ పొందిన కానిస్టేబుల్స్ కుటుంబ సభ్యులు

చరిత్రను ఆదర్శంగా తీసుకోవాలి


మహిళా ఉపాధ్యాయులకు సన్మానం

- జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

నవతెలంగాణ-కామారెడ్డి

సావిత్రి బాయి జీవిత చరిత్రను ఆదర్శంగా తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. సావిత్రి బాయి పూలే జయంతి సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం జనవరి 3న మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా అధికారికంగా కార్యక్రమాన్ని నిర్వహించాలని ఉత్తర్వులు జారీచేయడంతో శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో మహిళా దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించారు. మహిళల కోసం సావిత్రిబాయి ఎన్నో కార్యక్రమాలు నిర్వహించి మహిళలకు విద్యాబోధన చేసినట్టు తెలిపారు. తన భర్త జ్యోతిరావు పూలే సహకారంతో పాఠశాలలు ఏర్పాటు చేసి మహిళలకు విద్యాబోధన అందించినట్టు చెప్పారు. సావిత్రిబాయిని ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలుగా సావిత్రి బాయి పనిచేశారని తెలిపారు. వెనుకబడిన తరగతుల కోసం ఆమె ఎంతో కృషి చేశారని వివరించారు. అదనపు కలెక్టర్ వి.విక్టర్ మాట్లాడుతూ.. సామాజిక సేవా కార్యక్రమాలను సావిత్రి బాయి నిర్వహించారని, పేద వర్గాల వారికి విద్యనందించిన వ్యక్తి అని అన్నారు. అనంతరం విద్యార్థులకు నోటు పుస్తకాలు పంపిణీ చేశారు. మహిళా ఉపాధ్యాయులను శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి, జిల్లా విద్యాశాఖాధికారి రాజు, వివిధ సంఘాల ప్రతినిధులు, ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు, టీచర్లు, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాస్వామ్యంలో నాలుగో స్తంభం మీడియా

- సమస్యల పరిష్కారంలో నవతెలంగాణ ప్రత్యేక చొరవ
- కామారెడ్డి కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్
- క్యాలెండర్, డైరీ ఆవిష్కరణ


నవతెలంగాణ క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న కలెక్టర్

నవతెలంగాణ-కామారెడ్డి

ప్రజాస్వామ్య పరిరక్షణలో నాలుగవ స్తంభంగా ఉన్న మీడియా ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా ఉంటుందని కామారెడ్డి కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ఎత్తిచూపుతూ వాటి పరిష్కారం కోసం నవతెలంగాణ దినపత్రిక తన వంతు పాత్ర పోషిస్తుందని తెలిపారు. నవతెలంగాణ ఆఫీస్ క్యాలెండర్‌ను, డైరీని శుక్రవారం కలెక్టరేట్లోని తన చాంబర్లో కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పత్రిక పాఠకులకు, సిబ్బందికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం మాట్లాడుతూ.. ప్రజాస్వామ్య పరిరక్షణలో మీడియా తన వంతు పాత్ర పోషించాలని సూచించారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువస్తూ వాటి పరిష్కారానికి ప్రయత్నం చేయాలని ఆ ఒరవడి నవతెలంగాణ కొనసాగిస్తుందని భవిష్యత్తులో మరింత అభివృద్ధి సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా డెస్క్ ఇంచార్జి మీస మధు, కామారెడ్డి డివిజన్ ఇంచార్జ్ నరేష్, సర్క్యులేషన్ ఇంచార్జ్ భాస్కర్, కామారెడ్డి టౌన్ విలేకరి మోహన్, భిక్కనూర్, సదాశివనగర్, తాడ్వాయి మండల విలేకరులు శ్యాంసుందర్, లింగం, రాజలింగం తదితరులు పాల్గొన్నారు.

టీఎస్‌యూటీఎఫ్ క్యాలెండర్, డైరీ ఆవిష్కరణ


క్యాలెండర్, డైరీని ఆవిష్కరిస్తున్న కలెక్టర్

నవతెలంగాణ-కామారెడ్డి

టీఎస్ యుటిఎఫ్ (తెలంగాణ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్) క్యాలెండర్, డైరీని కామారెడ్డి కలెక్టర్ అశిష్ సంగ్వాన్ శుక్రవారం ఆవిష్కరించారు. జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు ఆకుల బాబు, ప్రధాన కార్యదర్శి సాయిలు, ఉపాధ్యక్షురాలు ఎమీలియా, ఎఫ్‌డబ్ల్యూఎఫ్ రాష్ట్ర కన్వీనర్ రాజవర్ధన్, జిల్లా కోశాధికారి రూప్‌సింగ్, జిల్లా ఉపాధ్యక్షులు నారాయణ, నరేందర్, పంచశీల, గంగా, జ్యోతి, నాంపల్లి, బాలయ్య, శ్రీహరి, కిషన్ తదితరులు పాల్గొన్నారు.

పొతంగల్‌కు గురుకుల పాఠశాల, జూనియర్ కళాశాల మంజూరు చేయాలి

నవతెలంగాణ-పొతంగల్

మండల కేంద్రానికి ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ గురుకుల పాఠశాల, జూనియర్ కళాశాలలను మంజూరు చేయాలని కోరుతూ గ్రామస్తులు తహశీల్దార్ కార్యాలయంలో శుక్రవారం వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మండలంలో వెనుకబడిన పేద విద్యార్థులు అధిక సంఖ్యలో ఉన్నందున వారికి చేయూతనిచ్చేందుకు ఏర్పాటు చేయాలని, సావిత్రిబాయి పూలే జయంతి, ఆమె కన్న కలలను సాకారం చేయాలని కోరారు. కార్యక్రమంలో బజరంగ్, నాగనాథ్, ఎర్రయ్య, శంకర్, హన్మాండ్లు, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థినిలకు ముగ్గుల పోటీలు



నవతెలంగాణ-బోధన్ టౌన్

పట్టణంలోని శ్రీ విజయ సాయి ఉన్నత పాఠశాలలో సంక్రాంతి పండగ పురస్కరించుకొని ముందస్తుగా పాఠశాల విద్యార్థినీలకు ముగ్గుల పోటీలను శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలోని విద్యార్థినిలు ఉత్సాహంగా పాల్గొన్నారు. సంక్రాంతి ఇతివృత్తం చేసుకొని పాఠశాల ప్రాంగణం అంతా రంగవల్లులతో ముగ్గులు సుందరంగా వేశారు. ముగ్గులు వేయడం వెనక శారీరక, మానసిక వ్యాయామం ఉంటుందని పాఠశాల అకాడమిక్ ఇంచార్జ్ తెలిపారు. ఈ కార్యక్రమానికి పాఠశాల మేనేజర్ ఐఆర్ చక్రవర్తి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ విజయ సాయి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కల్పన, శ్రీ విజయ సాయి ఉన్నత పాఠశాల ప్రిన్సిపాల్ ఎస్ కృష్ణమోహన్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నేడు పోచారం నీటి విడుదల చేయనున్న ఎల్లారెడ్డి ఎమ్మెల్యే

నవతెలంగాణ-నాగిరెడ్డిపేట్

నాగిరెడ్డిపేట మండలంలోని పోచారం ప్రాజెక్టు ద్వారా నీటిని ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్మోహన్ రావు శనివారం విడుదల చేయనున్నట్లు కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి దివిటి కిష్టయ్య తెలిపారు. సకాలంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు హాజరుకావాలని ఆయన కోరార్ను

మహిళా సాధికారిక, సామాజిక న్యాయం సాధించటమే

సావిత్రిబాయి ఫూలేకు నిజమైన నివాళి

- సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పాలడుగు భాస్కర్


విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న నాయకులు

నవతెలంగాణ-కంఠేశ్వర్

మహిళా సాధికారిక, సామాజిక న్యాయం సాధించటమే సావిత్రిబాయి పూలేకు నిజమైన నివాళి అని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పాలడుగు భాస్కర్ అన్నారు. సామాజిక ఉద్యమకారిణి సావిత్రిబాయి పూలే 194వ జయంతి సందర్భంగా శుక్రవారం అంబేద్కర్ కాలనీలోని సావిత్రిబాయి పూలే విగ్రహానికి సీపీఐ(ఎం) జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పూలమాలలు వేసే నివాళులర్పించారు. అనంతరం పాలడుగు భాస్కర్ మాట్లాడుతూ.. దేశంలో మహిళలు సాధికారిక సాధించినప్పుడే అభివృద్ధి చెందుతుందని ఆలోచనతో జ్యోతిబాపూలే మార్గదర్శకంలో సావిత్రిబాయి పూలే పాఠశాలలను ప్రారంభించి మహిళలకు విద్యను అందించిన మొట్టమొదటి ఉపాధ్యాయురాలుగా వెలుగొందారని తెలిపారు. తద్వారా మహిళా సాధికారిక సాధించాలని లక్ష్యంతో కృషి చేశారని కానీ నేటి పాలకులు మహిళలపైన అఘాయిత్యాలు, దాడులు జరుగుతున్నా పట్టించుకోవటం లేదని మండిపడ్డారు. నేటి కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం మనువాద సిద్ధాంతానికి అనుగుణంగా మహిళలను వంటింటి కుందేలుగా పరిమితం చేయాలని చూస్తున్నారని మహిళలు ఒక విలాస సరుకుగా భావిస్తున్నారని తెలిపారు. విధానం మారి మహిళలు సాధికారిక సాధించి పురుషులతో సమానంగా ఉన్నప్పుడే సమాజం పురోభివృద్ధి చెందుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎ.రమేష్ బాబు, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు పెద్ది వెంకట్రాములు, నూర్జహాన్, వెంకటేష్, శంకర్ గౌడ్, జిల్లా కమిటీ సభ్యులు గంగాధర్, నన్నేసాబ్, కొండ గంగాధర్, విగ్నేష్ తదితరులు పాల్గొన్నారు.

హత్య చేసి.. ఆత్మహత్యగా చిత్రీకరణ

- కేసును చేధించిన పోలీసులు
- నలుగురు అరెస్టు.. రిమాండ్

నవతెలంగాణ-ఎడపల్లి

హత్య చేసి ఆత్మహత్యగా చిత్రీకరించే ప్రయత్నం చేశారు దుండగులు. హత్య కేసును చేధించిన పోలీసులు పూర్తి వివరాలు వెల్లడించారు. ఎడపల్లి ఎస్సై వంశీకృష్ణారెడ్డి వివరాల ప్రకారం.. మండలంలోని జైతాపూర్ గ్రామానికి చెందిన దుడ్డు సాయిలు భార్య చంద్రకళ, రాజలింగంకు అక్రమ సంబంధం ఉండటంతో ఈ విషయమై చంద్రకళ భర్త సాయిలుకు తెలిసింది. దీంతో సాయిలు తన భార్య చంద్రకళను మందలించాడు. తన భర్త అడ్డును తొలగించుకోవాలని పతకం పన్నింది. తమ సమీప బంధువులైన రాజలింగం, స్వరూప, బాపూనగర్ గ్రామానికి చెందిన మనోజ్ సహాయంతో 2024 జనవరి 8వ తేదీన దావత్ పేరుతో సాయిలును జానకంపేట్ గ్రామ శివారుకు తీసుకువెళ్లారు.

మద్యం తాగించి బండరాయితో మోదారు. దీంతో సాయిలు చనిపోయాడు. అనంతరం మృతదేహాన్ని బైక్‌పై తెచ్చి రైలు పట్టాలపై పడేశారు. ఎవరికీ అనుమానం రాకుండా మృతదేహంపై నుంచి రైలు వెళ్లేదాక అక్కడే ఉన్నారు. తల, మొండెం వేరుపడగానే ఈ ముగ్గురు అక్కడి నుంచి ఇంటికి చేరుకున్నారు. ఈ హత్యను వారు రైలు ప్రమాదంగా చిత్రీకరించే ప్రయత్నం చేశారు. కాగా పోలీసులు కేసు నమోదు చేసుకుని కేసు చేధించారు. నిందితులను ఆరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు.

కంపోస్ట్ ఎరువును తయారు చేయాలి

- డీఆర్‌డీఓ పీడీ సురేందర్

నవతెలంగాణ-లింగంపేట్

కంపోస్ట్ ఎరువును తయారు చేయాలని డీఆర్‌డీఓ పీడీ సురేందర్ తెలిపారు. శుక్రవారం మండల కేంద్రంలోని పోలీస్‌స్టేషన్ సమీపంలోని చారిత్రాక కట్టడమైన నాగన్నగారి మెట్లబావిని సందర్శించారు. మెట్ల బావిని పర్యాటక కేంద్రంగా ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. అనంతరం డంపింగ్ యార్డ్ వద్దకు వెళ్లి డంపింగ్ యార్డ్‌ను పరిశీలించారు. వర్మి కంపోస్ట్ ఎరువుల తయారీ యూనిట్‌ను ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. ఎరువుల తయారీ వలన రైతులకు ఎంతో మేలు చేకూరుతుందన్నారు. వర్మి కంపోస్ట్ ఎరువుల తయారీ యూనిట్ స్థలాన్ని పరిశీలించారు. ఆయన వెంట ఎంపీడీవో నరేష్, ఏపీఎం శ్రీనివాస్, ఎంపీఓ మలహరి, పిఆర్‌డిఈ గిరి, కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షులు బుర్ర నారాగౌడ్, గ్రామపంచాయతీ కార్యదర్శి శ్రావణ్ కుమార్, రాజు, నగేష్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.

ఫ్లోర్‌మిల్ యూనిట్‌ను సందర్శన..

మండలంలోని కోర్పోల్ గ్రామంలోని పిఎంఎఫ్ఎంఈ పథకం కింద ఏర్పాటు చేసిన ఫ్లోర్‌మిల్ యూనిట్‌ను డిఆర్‌డిఓ పిడి మండల ప్రత్యేక అధికారి సురేందర్ సందర్శించారు. ఆర్థికంగా ఎదగడానికి పలు సలహాలు సూచనలు చేశారు. రూ.10 లక్షల నిధులతో ఏర్పాటు చేసిన యూనిట్ 35 శాతం సబ్సిడీ ఉంటుందన్నారు. ప్రతి ఒక్కరూ కష్టపడి పనిచేస్తే ఆర్థికంగా ఎదుగుతారని అన్నారు. అందరికి ఆదర్శంగా నిలవాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో ఎంపీడీవో నరేష్, ఏపీఎం శ్రీనివాస్, సీసీ స్వప్న, పంచాయతీ కార్యదర్శి పాల్గొన్నారు.

కొండెంగ ఫ్లెక్సీతో కోతుల బెడదకు చెక్

రైతు విన్నూత ఆలోచన

నవతెలంగాణ-ముప్కాల్

మండల కేంద్రానికి చెందిన గైని సంజీవ్ థామస్ అనే రైతు పసుపు, మొక్కజొన్న పంటకు సాగుచేస్తున్నాడు. కోతులతో పంట నష్టం వాటిల్లుతుందని గమనించాడు. కోతుల బెడదను నివారించేందుకు గానూ కొండెంగ ఫ్లెక్సీలను ఏర్పాటు చేశాడు. దీంతో కోతుల బెడద నుంచి వేసిన పంటలకు రక్షణ పొందుతున్నట్లు తెలిపారు. దీంతో కోతుల బెడద తగ్గుముఖం పడుతున్నట్లు ఆయన పేర్కొన్నాడు.



అదృశ్యమైన విద్యార్థినుల ఆచూకీ లభ్యం

- జిల్లాలో కలకలం రేపిన ఘటన
- సురక్షితంగా ముగ్గురు బాలికలు
- ఒక్కరోజులో పట్టుకున్న పోలీసులు

నవతెలంగాణ-నవీపేట్

నిజామాబాద్ జిల్లాలో ముగ్గురు పదోతరగతి విద్యార్థినులు అదృశ్యమైన ఘటన కలకలం రేపింది. పోలీసులు చాకచక్యంగా వ్యవహరించి ఒక్కరోజులోనే వారిని పట్టుకున్నారు. విశ్వసనీయ సమాచారం మేరకు.. ఫ్రీ బస్సు ఉందని ముగ్గురు పదో తరగతి విద్యార్థినిలు పాఠశాలకు అని చెప్పి ఇంటి నుంచి బయలుదేరి గురువారం ఉదయం నిజామాబాద్ బస్సు ఎక్కి వెళ్లగా ఒక విద్యార్థిని ఆచూకీ నిజామాబాద్ బస్టాండ్‌లో శుక్రవారం ఉదయం 3 గంటలకే లభ్యంకాగా.. బస్టాండ్‌ల సమీపంలోని సీసీ కెమెరాలు ఆధారంగా గాలింపు చర్యలు చేపట్టగా జగిత్యాల, వేములవాడ, కరీంనగర్ ప్రాంతాలలో ఫ్రీ బస్సు ఉండడంతో తిరిగేందుకు వెళ్లారని తెలుస్తోంది. నిజామాబాద్ నార్త్ రూరల్ సిఐ కార్యాలయంలో ముగ్గురు పిల్లలతో విలేకరుల సమావేశం నిర్వహించనున్నట్లు పోలీసులు తెలిపారు. పోలీసులు 24 గంటల్లోనే ముగ్గురు విద్యార్థినుల ఆచూకీ కనిపెట్టడం, ముగ్గురు బాలికలు సురక్షితంగా లభ్యం కావడంతో బాలికల కుటుంబ సభ్యులు, ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

పొలం వద్ద గొడవ..

కేజ్‌వీల్ ట్రాక్టర్ ఎక్కించిన ఘనుడు

నవతెలంగాణ-బోధన్

బోధన్ మండలం పెగడాపల్లి గ్రామంలో పంట పొలం వద్ద జరిగిన చిన్నపాటి గొడవ హత్యాయత్నానికి దారి తీసింది. బోధన్ రూరల్ ఎస్ఐ మచ్చేందర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం పెగడాపల్లి గ్రామానికి చెందిన లింగబోయి పొలంలో కేజ్‌వీల్ ట్రాక్టర్‌తో పొలంలో దమ్ము చేస్తుండగా అతని సోదరుని కుమారుడు బబ్లూ బురద పడకుండా ట్రాక్టర్ తోలుమని చెప్పాడు. దాంతో మాటామాటా పెరిగి గొడవకు దారితీసింది. ఈ క్రమంలో ట్రాక్టర్ నడుపుతున్న బాబాయి అయిన లింగబోయి ఆగ్రహంతో బబ్లూపై కేజ్‌వీల్ ట్రాక్టర్‌ను ఎక్కించాడు. ట్రాక్టర్ కిందపడిన బబ్లూ తీవ్రగాయాల పాలయ్యాడు. అతడిని వైద్యం కోసం కుటుంబీకులు జిల్లా కేంద్ర హాస్పిటల్‌కు తరలించారు. వీరి మధ్య పాత కక్షల కారణంగా ఈ గొడవ జరిగినట్టు తెలుస్తోంది. బబ్లూ భార్య ఫిర్యాదు మేరకు పోలీసులు హత్యాయత్నం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

నేడు చెరుకు రైతులతో ఎమ్మెల్యే సమావేశం

నవతెలంగాణ-బోధన్

బోధన్ నియోజకవర్గంలోని ఆయా మండలాల పరిసర గ్రామాల చెరుకు రైతులతో బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి, వ్యవసాయశాఖ సలహాదారులు పోచారం శ్రీనివాస్‌రెడ్డి ఎడపల్లిలోని సరయూ ఫంక్షన్ హాల్‌లో రైతులతో కలిసి శనివారం సమావేశం నిర్వహించనున్నట్టు కాంగ్రెస్ పార్టీ సాలూర మండలాధ్యక్షులు, చెరుకు రైతు సంఘం నాయకులు మంధర్న రవి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. నిజాంషుగర్ ఫ్యాక్టరీ పున్నరుద్ధరణ విషయంలో రైతులతో సమావేశం ఏర్పాటు చేసినట్టు పేర్కొన్నారు. ఈ సమావేశానికి నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి, మాజీమంత్రి మండవ వెంకటేశ్వర్‌రావు, కేన్ డెవలప్మెంట్ కమిషనర్, జిల్లా కలెక్టర్ రాజీవ్‌గాంధీ హనుమంతు, చెరుకు పంట శాస్త్రవేత్తలు హాజరవుతున్నారని తెలిపారు. కావున ఈ సమావేశానికి రైతులు, పార్టీ నాయకులు పాల్గొనాలని కోరారు.

సైన్స్ ఫెయిర్ సందర్శన

నవతెలంగాణ-రెంజల్

మండలంలోని నీలా జిల్లా పరిషత్ పాఠశాలలో నిర్వహించిన సైన్స్ ఫెయిర్‌ను పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఈ శంకర్ శుక్రవారం పరిశీలించారు. విద్యార్థులు పనికిరాని వస్తువులను సేకరించి వాటితో సైన్స్ పరికరాలు తయారు చేయడం అభినందనీయమని ఆయన పేర్కొన్నారు. సుమారు 20 వివిధ రకాలైన పరికరాలను వారు తయారు చేశారని, విద్యార్థులలో ఉన్న సృజనాత్మక శక్తిని వెలికితీయడానికి ఇవి ఎంతో ఉపయోగపడతాయని ఆయన పేర్కొన్నారు. ఆయన వెంట పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

సివిల్ సప్లై హమాలీల వంటావార్పు

నవతెలంగాణ-ఆర్మూర్

తమ న్యాయమైన డిమాండ్లను తక్షణమే అమలు చేయాలని సివిల్ సప్లై హమాలీలు చేస్తున్నా సమ్మె శుక్రవారం మూడవరోజుకూ చేరుకోవడంతో వంటవార్పు కార్యక్రమం నిర్వహించినట్టు ఏఐటీయూసీ జిల్లా నాయకులు ఆరెపల్లి సాయిలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... 2024 సంవత్సరం హమాలీలు చేసిన సమ్మె ఫలితంగా క్వింటల్‌కు 26 రూపాయలు ఉన్నరేట్లను 29 రూపాయలకు పెంచుతు జీవో విడుదల చేయడం జరిగిందని, జీవో అమల్లోకి వచ్చి ఆరునెలలు కావస్తున్న పెంచిన రేట్లను అమలు చేయడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే పెంచిన రేట్లను అమలు చేయాలని రేవంత్ రెడ్డి సర్కార్‌ను డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మౌలానా, సోమా శ్రీను, నరేష్, కిష్టయ్య పేరోజ్, రహీం, దుర్గం రాజేందర్, శ్రీకాంత్, పరశురాం, మల్లయ్య, నాదీమ్, తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన వార్షికోత్సవం

- ఘనంగా అన్నదానం

నవతెలంగాణ-ముప్కాల్

శ్రీ లక్ష్మీ నరసింహస్వామి దేవస్థానం ముప్కాల్ మొదటి వార్షికోత్సవంను శుక్రవారం శాలివాహన (కుమ్మరి) సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఉదయం స్వామి వారికి నైవేద్యం సమర్పించి ప్రత్యేక పూజా కార్యక్రమాలు చేపట్టారు. అనంతరం భక్తుల సౌకర్యార్థం అన్నదాన సత్రం ఏర్పాటు చేశారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరై వార్షికోత్సవం విజయవంతం చేసినందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో శాలివాహన (కుమ్మరి) సంఘం పెద్దలు కుమ్మరి నరేంధర్, కొత్తపల్లి శ్రీనివాస్, క్రాంతి, కుమ్మరి రవి, రాజేంద్రప్రసాద్, కుమ్మరి భూమన్న రాజేశ్వర్, సుఖిదాస్, శంకర్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు..

సారంగపూర్‌లో మహిళ దారుణ హత్య

- గొంతు కోసి చంపిన వైనం

నవతెలంగాణ-కంఠేశ్వర్

నిజామాబాద్ నగర శివారులోని సారంగపూర్‌లో ఓ మహిళ గొంతు కోసి హత్య చేశారు. ఈ దారుణ ఘటన శుక్రవారం వెలుగు చూసింది. సారంగపూర్ ఓడ్డెర కాలనీకి చెందిన దుబ్బాక సాయమ్మ (65) ని గుర్తు తెలియని వ్యక్తులు ఆమె ఇంట్లోనే గురువారం రాత్రి గొంతు కోసి హత్య చేశారు. సాయమ్మ భర్త కాలం చేయగా ముగ్గురు కుతుళ్ల వివాహం చేసింది. ఉన్న ఒక్క కొడుకు ఉపాధి కోసం దుబాయి వెళ్లడంతో సాయమ్మ ఓంటరిగా జీవిస్తుంది. ఓంటరిగా ఉంటున్న సాయమ్మను ఎవ్వరికి హత్య చేయాల్సిన అవసరం ఉందనే కోణంలో దర్యాప్తు చేస్తున్నారు. పోలీసులు. సాయమ్మ కూతురు ఫిర్యాదుతో ఆరవ టౌన్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. హత్య జరిగిన సంఘటన స్థలాన్ని సౌత్ రూరల్ సిఐ సురేష్ కుమార్ పరిశీలించి దర్యాప్తు చేస్తున్నారు.

ఎన్‌డిపి మద్యం పట్టివేత

నవతెలంగాణ-కంఠేశ్వర్

నిజామాబాద్ ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు నాన్ డ్యూటీ పెయిడ్ మద్యాన్ని పట్టుకున్నారు. మహారాష్ట్ర నుంచి నవీపేటకు మద్యం రవాణా అవుతుందన్న విశ్వసనీయ సమాచారం మేరకు ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ సీఐ స్వప్న ఆధ్వర్యంలో నిజామాబాద్ జిల్లా సరిహద్దులోని నవీపేట్ మండలంలోని యంచ వద్ద కారులో తరలుతున్న మద్యాన్ని పట్టుకున్నారు. నవీపేట్‌కు చెందిన నవరూపాచారి అనే వ్యక్తి స్విఫ్ట్ డిజైర్ కారులో మహారాష్ట్రలోని ధర్మాబాద్ నుంచి సిడాస్ ప్రీమియం వైన్ 15 బాటిల్లు, రాయల్ చాలెంజ్ రెండు లీటర్ల బాటిల్ రెండు, నాలుగు దేశిదారు బాటిల్‌ను అక్రమంగా తరలిస్తుండగా స్వాధీనం చేసుకున్నారు. ఆయన్ను అరెస్ట్ చేసి రిమాండ్‌కు పంపుతామని మద్యాన్ని సీజ్ చేసినట్టు ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ సీఐ స్వప్న తెలిపారు.

జంబి హనుమాన్ అయ్యప్ప ఆలయంలో చోరీ

నవతెలంగాణ-ఆర్మూర్

పట్టణంలోని జంబి హనుమాన్ అయ్యప్ప సన్నిధానంలో చోరీ జరిగిన సంఘటన శుక్రవారం వెలుగు చూసింది. తాళాలు పగలగొట్టి రెండు సిలిండర్లు, మరో గుడిలో ఒక సిలిండర్ ఎత్తుకెళ్లినట్లు తెలిసింది. గమనించిన స్థానికులు 100కు సమాచారం అందించారు.

దీపం అంటుకొని ఇల్లు దగ్ధం

నవతెలంగాణ-కంఠేశ్వర్

నగరంలోని అర్సపల్లి శివారులోని భగత్‌సింగ్ కాలనీలో దీపం అంటుకుని ఇల్లు దగ్ధమైంది. వివరాల్లోకి వెళ్తే.. కాలనీలోని చంద్రగిరి అశోక్ ఉదయాన్నే పని నిమిత్తం బయటకు వెళ్లారు. అయితే ఇంట్లో వెలిగించిన దీపం ప్రమాదవ శాత్తు ఇతర వస్తువులకు అంటుకుని ఇల్లంతా కాలిపోయింది. రూ. 3 లక్షల ఆస్తి నష్టం జరిగినట్లు సమాచారం. ఫైర్‌స్టేషన్ ఇన్‌ఛార్జి ఫైర్‌ఆఫీసర్‌గా నర్సింగ్‌రావు, ఫైర్మన్ ఏసురత్నం, రవి, సతీశ్, బస్వరాజ్, సిబ్బంది మంటలను ఆర్పివేశారు.

పార్టీలకతీతంగా సర్వసమాజ్ పనిచేయాలి

- ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి



సన్మానించిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-ఆర్మూర్

పార్టీలకతీతంగా సర్వసమాజ్ పని చేయాలని ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి అన్నారు.. పట్టణంలో నూతన అధ్యక్షునిగా కొట్టల సుమన్ ప్రమాణస్వీకారం శుక్రవారం నిర్వహించగా ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సర్వసమాజ్ అంటే ఆర్మూర్ ప్రజాప్రతినిధులకు ప్రతిరూపమని, ఇక్కడ అవినీతి జరిగిన వెంటనే సర్వ సమాజ్ స్పందించాలని పార్టీలకతీతంగా సర్వ సమాజం ఉండాలని తెలిపారు. సర్వ సమాజ్ అభివృద్ధికి ఎల్లపుడూ సహకరిస్తారని అన్నారు. సర్వ సమాజ్ అధ్యక్షులు కొట్టాల సుమన్‌కు శుభాకాంక్షలు తెలిపారు. పలువురు నాయకులు పాల్గొన్నారు.

ఆలూరు పీఏసీఎస్ క్యాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-ఆర్మూర్



క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న పలువురు

ఆలూరు మండలంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో 2025 క్యాలెండర్‌ను చైర్మన్ తంబూర్ శ్రీనివాస్ చేతుల మీదుగా శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ.. ఆలూర్ ప్రాథమిక వ్యవసాయ సంఘం ప్రగతిని ప్రతిబింబించడంతో పాటు, రైతుల జీవితాల్లో నిత్యం ఉపయోగపడే మార్గదర్శకంగా నిలుస్తుందని, చిన్న రైతుల శ్రమకు గౌరవ సూచికగా నిలుస్తుందని తెలిపారు. రైతు సంక్షేమం, ఆర్థిక స్వావలంభన, సమృద్ధి లక్ష్యంగా 2025లో ముందుకెళ్తామని అన్నారు. ఈ కార్యక్రమానికి వైస్‌చైర్మన్ చేపూర్ రాజేశ్వర్, సంఘం డైరెక్టర్లు కళ్ళెం భోజారెడ్డి, కళ్ళెం సాయ రెడ్డి, బార్ల సంతోష్ రెడ్డి, ఇంగు గోవర్ధన్, సింగేడి మల్లు బాయి, ప్రమోద్ కుమార్, అరే రాజేశ్వర్, వెల్మ నర్స రెడ్డి, పచ్చుక లసుం బాయి, కట్ట నర్సయ్య, గొల్ల గంగాధర్, .సంఘం కార్యదర్శి తొర్తి మల్లేష్, సిబ్బంది ముత్యం, దేవ రాజ్, గంగాధర్, గంగారం, రైతులు పాల్గొన్నారు.

7న నిజామాబాద్ పార్లమెంట్ విస్తృత స్థాయి సమావేశం

నవతెలంగాణ-కంఠేశ్వర్

ఈనెల 7న కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో డిచ్‌పల్లి కేఎస్‌ఆర్ గార్డెన్‌లో కాంగ్రెస్ పార్టీ నిజామాబాద్ పార్లమెంట్ విస్తృత స్థాయి సమావేశం నిర్వహించనున్నట్టు నిజామాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మానాల మోహన్ రెడ్డి శుక్రవారం తెలిపారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్, రాష్ట్ర కాంగ్రెస్ ఇంచార్జ్ దీప్ దాస్ మున్షీ జిల్లా ఇన్చార్జి మినిస్టర్ జూపల్లి కృష్ణారావు, మాజీ మంత్రి, బోధన్ నియోజకవర్గ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ, ఎంఎల్సీ జీవన్ రెడ్డి, రూరల్ ఎంఎల్ఏ భూపతి రెడ్డి హాజరవుతున్నారని చెప్పారు. కార్యక్రమంలోఎమ్మెల్యేగా పోటీ చేసిన అభ్యర్థులు, వివిధ రాష్ట్ర కార్పోరేషన్ చైర్మన్లు, పిసిసి డెలిగేట్స్, డిసిసి డెలిగేట్స్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, జిల్లా కార్యవర్గ సభ్యులు, వివిధ మార్కెట్ కమిటీ చైర్మన్లు, మున్సిపల్ కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు పాల్గొంటారని తెలిపారు.

ముందడుగు వేయాలి

- జిల్లా ప్రధాన న్యాయమూర్తి

నవతెలంగాణ-కంఠేశ్వర్



కేక్ కట్ చేస్తున్న జిల్లా ప్రధాన న్యాయమూర్తి సునీత కుంచాల

గతాన్ని ప్రస్తుత జీవితంలో గణిస్తూ తప్పుఒప్పుల లెక్కలు సరిచూసుకుని ముందడుగు వేయాలని జిల్లాప్రధాన న్యాయమూర్తి సునీత కుంచాల అన్నారు. నిజామాబాద్ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లాకోర్టు ప్రాంగణంలోని పిపి గంగారెడ్డి మెమోరియల్ హాల్‌లో నిర్వహించిన నూతన సంవత్సర వేడుకలను బార్ అధ్యక్షుడు మల్లెపూల జగన్ మోహన్ గౌడ్, ఉపాధ్యక్షుడు రాజు, ప్రధాన కార్యదర్శి వసంత్ రావు, కార్యదర్శి దొన్పల్ సురేష్, కోశాధికారి దీపక్ లతో కలిసి కేక్‌ను కట్ చేసి నూతన సంవత్సరంలో అందరికి శుభాలే కలగాలని ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు. గడిచిన కాలం ఎన్నో పాఠాలు నేర్పిందని, జీవనపయనంలో మరెన్నో నిత్యజీవిత పాఠాలు నేర్చుకోవల్సింది ఉన్నదని ఆమె పేర్కొన్నారు. బార్ అండ్ బెంచ్ సమన్వయంతో ముందుకు సాగుతూ న్యాయార్థుల పక్షమే వెళుతున్నాయని తెలిపారు. బార్ అధ్యక్షుడు జగన్ మాట్లాడుతూ న్యాయమూర్తులు, న్యాయవాదుల ఆలోచనలు, న్యాయ వ్యవస్థపై ప్రజలు పెట్టుకున్న ఆశలకు అనుగుణంగా ఉన్నాయని అన్నారు. జ్యూడిషియరీ విలువలకు పెద్దపీట వేస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో అదనపు జిల్లాజడ్జీలు ఆశాలత, శ్రీనివాస్, సీనియర్ సివిల్ జడ్జి శ్రీకాంత్ బాబు,జూనియర్ సివిల్ జడ్జీలు కుష్బు ఉపాధ్యాయ్, గోపికృష్ణ,హరి కుమార్, శ్రీనివాసరావు, న్యాయవాదులు పాల్గొన్నారు.

ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో నూతన సంవత్సర వేడుకలు

కంఠేశ్వర్ : ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా శుక్రవారం నిర్వహించారు. వైద్య సిబ్బంది, నర్సింగ్ సిబ్బంది, కార్యాలయ సిబ్బంది అందరూ కలిసి సామూహికంగా డా.ప్రతిమా సూపరింటెండెంట్ ఆధ్వర్యంలో న్యూ ఇయర్ కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు.

స్కాలర్ షిప్స్ పెంచాలి

- బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నిరసన

నవతెలంగాణ-ఆర్మూర్

మున్సిపల్ పరిధిలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద కళాశాల విద్యార్థుల స్కాలర్షిప్లను 20 వేల రూపాయలకు పెంచాలని కోరుతూ శుక్రవారం జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు కొండవీటి శ్యాం ప్రసాద్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో ప్రభుత్వాలు మారుతున్నప్పటికీ విద్యార్థుల సమస్యలు తీరడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వాలకు అన్ని రకాల ఆర్థిక సేవలు అందించే అవకాశాలున్నప్పటికీ ఐదు సంవత్సరాలుగా విద్యార్థుల పట్ల నిర్లక్ష్యం వహిస్తూ స్కాలర్షిప్లు అందించడం లేదని ఆయన వివరించారు. ఐదు సంవత్సరాల క్రితం అప్పటి ప్రభుత్వం 5000 రూపాయలను అందిస్తామని చెప్పినప్పటికీ విద్యార్థుల బ్యాంక్ అకౌంట్ లలోకి రూపాయి చేరలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. డైనమిక్ సీఎంగా గుర్తింపు పొందుతున్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి విద్యార్థుల సమస్యను అర్థం చేసుకొని స్కాలర్‌షిప్‌లను ఐదువేల నుంచి 20వేలకు పెంచి సంక్రాంతి కానుకగా విద్యార్థులకు అందించాలని ఆయన కోరారు. ఫీ రీయింబర్స్‌మెంట్ చెల్లించకపోవడం వల్ల విద్యార్థుల భవితవ్యం అగమ్య గోచరంగా మారిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే ప్రభుత్వం స్పందించి బకాయిలను వెంటనే చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. కార్యక్రమంలో విశ్రాంత ఉద్యోగ సంక్షేమ సంఘం జిల్లా కన్వీనర్ మంచిర్యాల ప్రభాకర్ చారి, జిల్లా కార్యదర్శి నడకుడ రవి, జిల్లా నాయకులు కొట్టూరి గిరి రాజ్, డివిజన్ అధ్యక్షులు సురేష్ రుక్మాజి, డివిజన్ ఉపాధ్యక్షులు ఇంద్రాల లచ్చయ్య, డివిజన్ ప్రధాన కార్యదర్శి రాసరాము, డివిజన్ కార్యదర్శి కొరపాల వెంకట్, మండల నాయకులు మల్లికార్జున్ ఫార్మల్ పట్టణంలోని కళాశాలల విద్యార్థులు, అధ్యాపకులు, విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

యూనివర్సిటీ సమస్యలు పరిష్కరించాలి

పరిపాలన భవనం ముట్టడి

నవతెలంగాణ-డిచ్‌పల్లి

అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ తెలంగాణ యూనివర్సిటీ శాఖ ఆధ్వర్యంలో, తెలంగాణ యూనివర్సిటీ పరిపాలనా భవనాన్ని శుక్రవారం ముట్టడించారు. ఈ కార్యక్రమం లో జాతీయ కార్యవర్గ సభ్యుడు శివ మాట్లాడుతూ యూనివర్సిటీలో సమస్యలు ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్నట్టు ఉన్నాయన్నారు. వీసీ యాదగిరి రావుకు సమస్యలను వివరిస్తూ... యూనివర్సిటీలో ప్రతి డిపార్ట్‌మెంట్‌లో ఉన్న ల్యాబ్‌లను మెరుగుపరచాలని, విద్యార్థులకు అందుబాటులో ఉంచాలని, తెలంగాణ యూనివర్సిటీ మెయిన్ క్యాంపస్ లో మహిళలకు 800 మందికి ఒకటే హాస్టల్ ఉందని, ఒక రూమ్ కి 8 నుండి 10 విద్యార్థినిలు ఉంటున్నారని వివరించారు. దీని వల్ల వారికి హాస్టల్ లో రూములు సరిపోక, చదువు కోవడానికి బాగా ఇబ్బందవుతుందని పేర్కొన్నారు. తక్షణమే మహిళలకు మరొక నూతన గర్ల్స్ హాస్టల్ నిర్మించాలని, తెలంగాణ యూనివర్సిటీలో 2000 మంది సామర్థ్యం కలిగిన ఆడిటోరియం నిర్మించాలన్నారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య, విద్యార్థులకు ప్లేస్మెంట్స్, అలాగే యూనివర్సిటీలో రీసెర్చ్ కోసం అభివృద్ధి చేయాలని తెలిపారు. హాస్టల్ సమస్యల పరిష్కరించాలని, అలాగే ప్రొఫెషనల్ కుక్స్ నియమించాలని, విద్యార్థులకు లైబ్రరీలో, హాస్టల్లో వైఫై సౌకర్యాలు మెరుగుపరచాలని, స్పోర్ట్స్ గ్రౌండ్ సమస్యలు పరిష్కరించాలని, స్పోర్ట్స్‌కి ప్రత్యేక బడ్జెట్ కేటాయించాలని అన్నారు. బాలికలకు ఇద్దరినీ , బాలురకు ఇద్దరినీ అదనంగా పిడిలను నియమించాలని, హాస్టల్లో జిమ్ము సౌకర్యం, స్టడీ హాల్స్, రీడింగ్ రూములను ఏర్పాటు చేయాలని, సెక్యూరిటీ సిబ్బందిని పెంచి, యూనివర్సిటీ భద్రతను పెంచాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో స్టేట్ వర్కింగ్ కమిటీ మెంబర్ అమృత్ చారి, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మోహన్, యూనివర్సిటీ అధ్యక్షుడు సాయి, వైస్ ప్రెసిడెంట్ పావని, బాంధవ్య, సంయుక్త కార్యదర్శి సమీర్,నవీన్ ,అనిల్ ,సతీష్,నాగరాజు,అక్షయ్ ,లెనిన్ , అజయ్,సచిన్, సతీష్, నాయకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మండల స్థాయి ఇంగ్లీష్ టాలెంట్ టెస్ట్

నవతెలంగాణ-ఆర్మూర్

పట్టణంలోని బాలుర ఉన్నత పాఠశాలలో మండల స్థాయి ఇంగ్లీష్ టాలెంట్ టెస్ట్ శుక్రవారం నిర్వహించారు. ఈ పోటీల్లో మండలంలోని వివిధ పాఠశాలల నుండి పాఠశాల స్థాయిలో గెలిచిన విద్యార్థులకు మండల స్థాయిలో ఇంగ్లీష్ ఉపన్యాస పోటీలు, వ్యాసరచన పోటీలు, ఇంగ్లీష్ గ్రామర్ టెస్టు పోటీలు నిర్వహించారు. జెడ్‌పిహెచ్‌ఎస్ పాఠశాలల విభాగంలో ఇంగ్లీష్ గ్రామర్ టెస్టు పోటీల్లో ప్రథమ స్థానం సిద్ధ ఫాతిమా-ఆర్మూర్, ద్వితీయ స్థానంలో ఫతావుద్దీన్ ఆర్మూర్ బాయ్స్ పాఠశాల విద్యార్థి గెలుపొందారు. ఉపన్యాస పోటీలో జడ్పిహెచ్‌ఎస్ బాయ్స్ పాఠశాలకు చెందిన మహమ్మద్ సాద్ ప్రథమ స్థానం, ఆనియ తహరిన్ ద్వితీయ స్థానంలో గెలుపుపొందారు. మండల విద్యాశాఖ అధికారి రాజగంగారం, పాఠశాల కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు లక్ష్మీనర్సయ్య గెలుపొందిన విద్యార్థులకు సర్టిఫికెట్ ప్రదానం చేశారు. ఈ కార్యక్రమ నిర్వహణకు ఇంగ్లీషు ఉపాధ్యాయులు శోభారాణి, రాజేందర్, దత్తాత్రి మోహన్, వివిధ పాఠశాలల ఇంగ్లీష్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు .

ఏర్గట్ల విద్యార్థులకు అంతర్జాతీయ సాహిత్య బహుమతులు



విద్యార్థులకు బహుమతులు అందజేసిన పలువురు

నవతెలంగాణ-ఏర్గట్ల

కెనడా దేశం కేంద్రంగా, ప్రపంచ వ్యాప్తంగా తెలుగు పిల్లల కోసం వెలువడుతున్న గడుగ్గాయి అంతర్జాతీయ పత్రిక వారు సంక్రాంతి సందర్భంగా నిర్వహించిన కథలు, కవితల పోటీల్లో ఏర్గట్ల జడ్పీహెచ్‌ఎస్ పాఠశాలలో చదవుతున్న విద్యార్థులు బహుమతులు పొందినట్టు ప్రధానోపాధ్యాయులు కృష్ణాచారి శుక్రవారం తెలిపారు. వేముల రూపక్, పెరక రాజేష్, నవదీప్ అనే విద్యార్థులు రాసిన కవితలకు ఉత్తమ బహుమతులు, శ్రీనిధి, అశ్విని, అభిలాష్, రిశ్వంత్, వైష్ణవి రాసిన కథలు, కవితలకు ప్రోత్సాహక బహుమతులు, ఆస్నిహ భాను రాసిన కథకు ఉత్తమ కథ బహుమతి లభించినట్లు చెప్పారు. సాహిత్య పరంగా విద్యార్థులను ప్రోత్సహిస్తున్న తెలుగు పండితులు ప్రవీణ్ శర్మను ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

డిమాండ్‌డేను జయప్రదం చేయండి

- ఏఐయుకేఎస్ రాష్ట్ర కార్యదర్శి బి.దేవరాం

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి



పోస్టర్‌లను ఆవిష్కరిస్తున్న ఏఐయుకేఎస్ రాష్ట్ర కార్యదర్శి

జనవరి 9న డిమాండ్‌డేను జయప్రదం చేయాలని అఖిలభారత ఐక్య రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి బి.దేవరాం పిలుపు నిచ్చారు. శుక్రవారం వేల్పూర్ మండలంలోని అమీనాపూర్ గ్రామంలో అఖిలభారత ఐక్య రైతు సంఘం ఆర్మూర్ ఏరియా కమిటీ ఆధ్వర్యంలో ఈనెల 9న నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ వద్ద నిర్వహించ తలపెట్టిన డిమాండ్ డే పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి బి. దేవారం మాట్లాడుతూ.. మోడీ పాలనలో కార్పొరేట్లకు లబ్ధి చేకూర్చడం తప్ప రైతులకు పేదలకు ఒరిగిందేమీలేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రైతులకు రెండు లక్షల రూపాయల రుణమాఫీ చేస్తానని ఎన్నికల్లో వాగ్దానం చేసింది కానీ సంవత్సరం గడుస్తున్నా ఇప్పటివరకు 50 శాతం కూడా మాఫీ కాలేదన్నారు. వెంటనే అందరికీ రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు. రైతులకు రైతు భరోసా కింద ఎకరానికి 15 వేల రూపాయలు ఇస్తామని చెప్పారు. కానీ ఇంతవరకు రైతులకు రైతు భరోసా రాలేదన్నారు. రేపు జరగబోయే మంత్రివర్గ సమావేశంలో పైఅంశాలను పరిగణలోకి తీసుకొని అమలు చేయాలని డిమాండ్ చేశారు. వ్యవసాయ కూలీలకు 12వేల జీవన భృతి ఇస్తామని చెప్పి ఇంతవరకు ఇవ్వలేదని, అనేక షరతులతో ఇవ్వకుండా ఎగ్గొట్టడానికి చూస్తున్నారని అన్నారు. ఇది మంచి పద్ధతి కాదన్నారు. ఉపాధి హామీపని వందరోజుల పని చేసిన వారికే ఇస్తామన్నది కూడా సరైనది కాదని, మూడెకరాల కంటే తక్కువ భూమి ఉన్న పేదలందరికీ 12వేల జీవన భృతిని ఇవ్వాలని డిమాండ్ చేశారు. మోడీ ప్రభుత్వం దొడ్డిదారిన తెస్తున్న రైతువ్యతిరేక మూడు నల్ల చట్టాలను ఉపసంహరించుకోవాలని అన్నారు. పార్లమెంట్లో కనీస మద్దతు ధరల చట్టాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ డిమాండ్లకోసం దేశవ్యాప్తంగా అఖిలభారత ఐక్య రైతు సంఘం జాతీయ కమిటీ పిలుపులో భాగంగా జనవరి 9న రాష్ట్రంలోని వివిధ జిల్లా కేంద్రాల్లో ధర్నా కార్యక్రమాలకు పిలుపు నిచ్చిందని అన్నారు. రైతులు, రైతు కూలీలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో ఏఐయుకేఎస్ ఆర్మూర్ ఏరియా కార్యదర్శి యు.రాజన్న, కోశాధికారి ఇస్తారి, రమేష్, నాయకులు కలిగోట రాజు, ఉషన్, లింబాద్రి, దాసు, గంగాధర్, తెడ్డు భూమన్న, తదితరులు పాల్గొన్నారు.

మండల స్థాయి...

వేం నరేంధర్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ నాయకులు



వేంనరేంధర్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్న నాయకులు

నవతెలంగాణ-ముప్కాల్

తెలంగాణ కోపరేటివ్ యూనియన్ లిమిటెడ్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు మానాల మోహన్ రెడ్డి, పీసీసీ అధికార ప్రతినిధి బాస వేణుగోపాల్ యాదవ్‌తో కలిసి శుక్రవారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డిని కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెపినట్టు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మగ్గిడి ముత్యం రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా వేం నరేంధర్ రెడ్డి మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలిపే లక్ష్యంగా పనిచేయాలని కాంగ్రెస్ నాయకులకు సూచించారు. కార్యక్రమంలో వేల్పూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ ముత్యంరెడ్డి, వైస్ చైర్మన్ గడ్డం నర్సారెడ్డి, డైరెక్టర్ చందా రవి తదితరులు పాల్గొన్నారు.

సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన డీసీసీ ఉపాధ్యక్షులు శివన్నోళ్ళ శివకుమార్

నవతెలంగాణ-ఏర్గట్ల



సీఎంను కలిసి నాయకులు

బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ముత్యాల సునీల్ రెడ్డితో కలిసి డీసీసీ ఉపాధ్యక్షులు శివన్నోళ్ళ శివకుమార్ శుక్రవారం హైదరాబాద్‌లో సీఎం రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా డీసీసీ ఉపాధ్యక్షులు శివన్నోళ్ళ శివకుమార్ మాట్లాడుతూ... సీఎం రేవంత్ రెడ్డి హాత్ సే హాత్ జోడో యాత్రలో భాగంగా ఏర్గట్లకు వచ్చినప్పుడు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక సీఎం హోదాలో ఏర్గట్ల వస్తానని చెప్పారని, ఆయన సీఎం కావాలని ఏర్గట్లలో ముడుపు కట్టామని, అది విడిపించేందుకు ఏర్గట్లకు రావాలని సీఎంను కోరినట్లు తెలిపారు. ఈ విషయం పీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి దృష్టిలో ఉందని అన్నారు. బాల్కొండ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ సునీల్ రెడ్డి సీఎంకు తెలిపారని ఆయన అన్నారు. దీనికి సీఎం రేవంత్ రెడ్డి సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. వీరితో పాటు ఏర్గట్ల యూత్ కాంగ్రెస్ నాయకులు ముని మాణిక్యం అజయ్ ఉన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
కామారెడ్డి
శనివారం | జనవరి 04, 2025 | www.navatelangana.com

యూత్ కాంగ్రెస్ అధ్యక్షునికి సన్మానం

నవతెలంగాణ-లింగంపేట్



లింగంపేట్ మండలధ్యక్షులు బుర్ర నారాగౌడ్ ఆధ్వర్యంలో శుక్రవారం ఎల్లారెడ్డి నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సర్దార్ నాయక్‌కు మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శాలువాకప్పి ఘనంగా సన్మానించారు. యూత్ కాంగ్రెస్ ఎలక్షన్‌లో గెలుపొందిన ఎల్లారెడ్డి నియోజకవర్గ యూత్ అధ్యక్షుడు సర్దార్ నాయక్, ఎల్లారెడ్డి నియోజకవర్గ యూత్ సెక్రెటరీ ఎన్నికైన రాజేశ్వర్‌గౌడ్‌కు తొలిసారిగా మండల కేంద్రానికి రావడంతో సన్మాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో లింగంపేట్ టౌన్ అధ్యక్షులు ప్రసాద్‌గౌడ్, లింగంపేట్ మండల యూత్ అధ్యక్షులు రాజు, మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్ నగేష్, నాయకులు కిరణ్, ప్రదీప్, హరిచంద్, వేణు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్

నవతెలంగాణ-దోమకొండ



బాధిత కుటుంబానికి పరామర్శ

మండల కేంద్రంలో మాజీ సర్పంచ్ దికొండ రామచంద్రం ఇటీవలే అనారోగ్యంతో మృతి చెందడంతో విషయం తెలుసుకున్న మాజీ ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్ బాధిత కుటుంబ సభ్యులను స్వగృహం వద్ద శుక్రవారం పరామర్శించి వారికి ధైర్యం చెప్పారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షులు గంద్ర మధుసూదన్ రావు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీ కుంచాల శేఖర్, పార్టీ పట్టణ అధ్యక్షులు బొరెడ్డి కిషన్‌రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ గజవాడ శ్రీకాంత్, మండల ప్రధాన కార్యదర్శి బొమ్మెర శ్రీనివాస్, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కానుగంటి నాగరాజు, అనుమాన అశోక్ తదితరులు పాల్గొన్నారు.



పిట్లం: సావిత్రిబాయి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న పలువురు



తాడ్వాయిలో...



గాంధారిలో...



రామారెడ్డిలో...

ఆదర్శం..సావిత్రిబాయి ఫూలే

- ఘనంగా జయంతి వేడుకలు
- విగ్రహానికి, చిత్రపటానికి నివాళి

నవతెలంగాణ-విలేకరుల బృందం

సావిత్రిబాయి ఫూలే ఆదర్శమని పలువురు అన్నారు. చదువుల తల్లి సావిత్రి బాయి ఫూలే జయంతి వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె విగ్రహానికి, చిత్రపటానికి పలుచోట్ల నివాళులర్పించారు. ఫూలే జయంతి సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రకటించడంతో ఉమ్మడి జిల్లాలోని పలుచోట్ల మహిళా ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు.

పిట్లం : సావిత్రిబాయి ఫూలే మహిళా అభ్యున్నతికి అహర్నిశలు శ్రమించి కృషిచేసి తమ జీవితాన్ని అంకితం చేసిన గొప్ప సంఘ సంస్కర్త అని జుక్కల్ నియోజకవర్గ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని మార్కెట్ కమిటీ ఆవరణలో సావిత్రిబాయి ఫూలే జయంతి వేడుకలలో కలిసి ఆమె చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం మండల కేంద్రంలోని ఆయా గల్లీలలో 30 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించనున్న సిసి రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించారు. పిఆర్‌టియు, పలు నూతన సంవత్సరం క్యాలెండర్లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, పిఆర్ డిపార్ట్మెంట్, పిఆర్‌టియు నాయకులు పాల్గొన్నారు.

అలాగే మండల కేంద్రంలోని జాతీయ బీసీ సంక్షేమ సంఘం, చిన్నకొడప్‌గల్ ప్రైమరీ పాఠశాల ఆధ్వర్యంలో సావిత్రిబాయి ఫూలే జయంతి వేడుకలను శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిసి రాజ్యాధికార సమితి జిల్లా ఇంచార్జి కుమ్మరి యాదగిరి, మహిళ ఇంచార్జి చిలువేరి సవిత, బీసీ నాయకులు అశోక్ రాజ్, ఎర్ర రమేష్, చిన్నకొడప్‌గల్ ప్రైమరీ పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాణిక్యరావు, పాల్గొన్నారు.

మద్నూర్ : స్త్రీ విద్యా విప్లవకారిణి సావిత్రిబాయి ఫూలే అని పలువురు వక్తలు పేర్కొన్నారు. సావిత్రిభాయి ఫూలే జయంతి సందర్భంగా తెలంగాణ గురుకుల బాలుర విద్యాలయం, జూనియర్ కళాశాలలో నిర్వహించారు. సావిత్రిబాయి ఫూలే చిత్రపటానికి పూలమాలలు వేసి అక్షరాంజలిని ఘటించారు. ప్రిన్సిపాల్ నందాల గంగాకిషోర్, బి. వెంకట్, ఉపాధ్యాయులు సమీనా, శైలజ, శివకళ, సుమన్, సంతోష్, బి.వెంకట్, వేణుగోపాల్, నరహరి, రాము, దత్త్రాద్రి, గోవింద్, జె.గణేశ్, సంజీవ్, హన్మాండ్లు, అశోక్, రాజేందర్, గంగాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

మహిళా అభ్యున్నతికి దారి చూపిన మార్గదర్శి సావిత్రిబాయి ఫూలే అని జుక్కల్ మాజీ ఎమ్మెల్యే అరుణతార కొనియాడారు. మండలంలోని పెద్ద తడగూర్ గ్రామంలో సావిత్రిబాయి ఫూలే జయంతి వేడుకల్లో మాజీ ఎమ్మెల్యే పాల్గొన్నారు.

బోధన్: సావిత్రిబాయి ఫూలే జయంతిని పురస్కరించుకుని బోధన్, సాలూర మండలాల్లో ఊట్‌పల్లి, సాలూరలోని ప్రభుత్వ పాఠశాలలో మహిళ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సావిత్రిబాయి ఫూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

సాయి ఆదర్శ మహిళ మండలి ఆధ్వర్యంలో..

సావిత్రిబాయి ఫూలే 191వ జయంతిని సాయి ఆదర్శ యువతి మండలి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్, రాజేందర్ సింగ్, సుజాత, లావణ్య, శంకర్ అశ్విని, భారతి, స్వరూప, నందిని, కవిత, విజయ, ప్రసన్న, లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

రెంజల్ : ఆధునిక విద్య ద్వారానే స్త్రీకి విముక్తి సాధ్యపడుతుందని సావిత్రిబాయి ఫూలే బాలికల పాఠశాలను ఏర్పాటు చేసి బాలికలకు విద్యాబోధన చేపట్టిందని ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి లక్ష్మీగారి భూమయ్య స్పష్టం చేశారు. మండల కేంద్రంలోని కస్తూర్బాగాంధీ బాలికల పాఠశాలలో సావిత్రిబాయి ఫూలే జయంతిని పురస్కరించుకొని ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తన భర్త జ్యోతిరావు ఫూలేతో కలిసి 1848 జనవరి 1న మహారాష్ట్రలోని పూణేలో మొట్టమొదటిసారిగా బాలికల పాఠశాలను ఏర్పాటు చేసి విద్యా బోధనకు శ్రీకారం చుట్టారని తెలిపారు. ఆధునిక భారతదేశంలో మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు బండారి పోశెట్టి, జిల్లా సహాయ కార్యదర్శి సాకిన్ గారి గంగాధర్, స్థానిక నాయకులు జాదవ్ శ్రీనివాస్, చౌహాన్ రాజు, ఉపాధ్యాయులు మంజుల, సిబ్బంది భారతి, విద్యార్థుల విద్యార్థులు పాల్గొన్నారు.

మండలంలోని నీలా జిల్లా పరిషత్ పాఠశాల మహిళా ఉపాధ్యాయురాలకు సావిత్రిబాయి ఫూలే జయంతిని పురస్కరించుకొని ఘనంగా సన్మానించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఈ.శంకర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఉపాధ్యాయులు ఆనంద్, గులాం హైమద్, సాయిబాబా, పాఠశాల ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

ఘనంగా సావిత్రిబాయి ఫూలే జయంతి వేడుకలు..

దోమకొండ : మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ జి.శంకర్ ఆధ్వర్యంలో సావిత్రి బాయి ఫూలే జయంతి వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ .జి.శంకర్ మాట్లాడుతూ.. స్త్రీ విద్యకై పోరాటం చేసి, విద్య ద్వారా సామాజిక అసమానతలు రూపుమాపేందుకు ఎన్నో విధాలుగా కృషి చేసిన సంఘ సంస్కర్త అని కొనియాడారు. అందులో భాగంగా కళాశాలలో మహిళ లెక్చరర్లు పి.రోహిణీరెడ్డి, డి.రజిత, ఆసియా పర్వీన్, ప్రతిభరెడ్డి, సరితను ప్రిన్సిపాల్, బోధన బోధనేతర సిబ్బంది సన్మానించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

సదాశివనగర్ : మండలంలోని పలు గ్రామాల్లో సావిత్రిబాయి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆమె విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మరికొందరు చిత్రపటానికి కూడా పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. అక్షర సమరం చేసిన చదువులతల్లి అని కొనియాడారు. సామాజిక అసమానతలపై తిరుగుబాటు చేసిన పోరాట వీరవనిత అన్నారు. మండలంలోని పద్మాజివాడి గ్రామంలో అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో సావిత్రిబాయి జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మామిండ్ల శివరాజు, నరసాపురం భూమలింగం, మామిండ్ల ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

మండలంలోని పలు గ్రామాల్లో సావిత్రిబాయి ఫూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆమె విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. పలుచోట్ల చిత్రపటానికి సైతం పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. మండలంలోని పద్మాజివాడి గ్రామంలో అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో సావిత్రిబాయి జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మామిండ్ల శివరాజు, నరసాపురం భూమలింగం, మామిండ్ల ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

తాడ్వాయి : విద్యార్థులు సావిత్రిబాయి ఫూలేను ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని ఎస్ఐ వెంకటేశ్వర్లు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని బాలికల గురుకుల పాఠశాలలో సావిత్రిబాయి ఫూలే జయంతి వేడుకల్లో పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షులు జూకంటి వెంకటరెడ్డి, గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు మేకల రాజు, మాజీ ఉపసర్పంచ్ బండారు సంజీవ్, కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త షౌకత్, డి.జలంధర్ రెడ్డి, జి.నవీన్, రాజీవ్, కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు మెట్టు రామచంద్రం, ఇన్చార్జి ప్రిన్సిపాల్ శిరీష, కాంగ్రెస్ పార్టీ నాయకులు గైని రాజలింగం, తాటిపాముల శంకర్ గౌడ్, ఉపాధ్యాయుని బృందం పాల్గొన్నారు.

మహిళ ఉపాధ్యాయినీలకు సన్మానం

ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శుక్రవారం సావిత్రిబాయి ఫూలే జయంతి వేడుకలను నిర్వహించారు. అనంతరం మహిళ ఉపాధ్యాయనీలకు సన్మానించినట్లు ప్రిన్సిపాల్ సయ్యద్ యూసుఫ్ హుస్సేన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

గాంధారి : మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ పాఠశాలలో సావిత్రిబాయి ఫూలే జయంతి సందర్భంగా తహసీల్దార్ సతీష్‌రెడ్డి ఆమె చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో డిప్యూటీ ఎమ్మార్వో రవీందర్, హాస్టల్ వార్డెన్ నవీన్, ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఎస్టీ హాస్టల్‌ను తహసీల్దార్ సతీష్ రెడ్డి, డిప్యూటీ తహసీల్దార్ రవీందర్ తనిఖీలు నిర్వహించారు.

ఎల్లారెడ్డి(లింగంపేట్) : ఎల్లారెడ్డి మండలంలోని ఆయా పాఠశాలలో సావిత్రిబాయి ఫూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆమె చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. మండలంలోని ఐలాపూర్ ప్రాథమిక పాఠశాలలో సావిత్రిబాయి ఫూలే జయంతి సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు తోటి ఉపాధ్యాయులకు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. లింగంపేట్ మండల కేంద్రంలోని మైనార్టీ గురుకుల పాఠశాల, మైనారిటీ జూనియర్ కళాశాలలో సావిత్రిబాయి ఫూలే జయంతి వేడుకలు నిర్వహించారు. మండలంలోని భవానీపేట్, పొల్కంపేట్, పోతాయిపల్లి, రాంపూర్, జల్దిపల్లి, లింగంపల్లితో పాటు ఆయా పాఠశాలలో సావిత్రిబాయి ఫూలే జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ వెంకట రాములు, మధుసూదన్‌రావు, ఐలాపూర్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు దామోదర్, అనిల్‌రెడ్డి, రాజయ్య, వేణుగోపాల్ ఆయా పాఠశాల ప్రధానోపాధ్యాయులు విద్యార్థులున్నారు.

రామారెడ్డి : మండలంలోని ఉప్పల్వాయి గ్రామపంచాయతీ పరిధిలో సావిత్రిబాయి ఫూలే జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా సావిత్రిబాయి ఫూలే చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. సావిత్రిబాయి ఫూలే దేశంలోనే మొదటి మహిళా ఉపాధ్యాయురాలు అని, పేద, బడుగు, బలహీన వర్గాల ప్రజలతోపాటు, మహిళలు చదువుకొని అభివృద్ధి చెందాలని ఆనాడే పాఠశాలలను స్థాపించి చదువు నేర్పిన ఘనత వారికే దక్కుతుందని కొనియాడారు. కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి సంజయ్ కుమార్, ఎంపీడీవో తిరుపతిరెడ్డి, పంచాయతీ కార్యదర్శి స్వర్ణలత, మండల మాజీ రైతుబంధు అధ్యక్షులు గురిజాల నారాయణరెడ్డి, అంగన్వాడీ టీచర్లు, గ్రామస్తులు సంకీ రతన్ కుమార్, ప్రసన్న కుమార్, తదితరులు పాల్గొన్నారు.

పెద్దకొడప్‌గల్ : మండలంలోని బేగంపూర్ తాండ గ్రామంలో మహిళా ఉపాధ్యాయురాలు అరుణ జ్యోతి, శోభను గ్రామస్తులు ఘనంగా సన్మానించారు.

ఎడపల్లి : మండల కేంద్రంలో గల అంబేద్కర్ విగ్రహం వద్ద జాతీయ మాదిగ రాజకీయ పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు డల్లా సురేష్ మాదిగ ఆధ్వర్యంలో సావిత్రిబాయి ఫూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బోధన్ వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ బొబ్బిలి శ్రీనివాస్ అంబేద్కర్ విగ్రహానికి పూల వేశారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు బుడ్డా పోశెట్టి, కాశిగోళ్ళ లక్ష్మణ్, ఎర్ర శేఖర్, ఏఆర్పి సాయికుమార్, పి.సాయి, అజయ్, కర్రోల గంగారం, బొప్పురం అబ్బాయ్య, బాన మోహన్, అంబేద్కర్ సంఘం సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

ఏఆర్‌పి క్యాంప్ ఉన్నత పాఠశాలలో..

మండలంలోని ఏఆర్‌పి క్యాంప్ ఉన్నత పాఠశాలలో సావిత్రిబాయి ఫూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఉపాధ్యాయులు నివాళులర్పించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు రమేష్, జయలక్ష్మి, స్రవంతి, సరిత, సురేందర్, రాజేశ్వర్, భూమేష్, సౌజన్య, శివానంద్, సురేందర్ గౌడ్, గంగారాం, సాయిలు, అబ్బాయ్య, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు. అలాగే మండల కేంద్రంలోని తెలంగాణ గురుకుల బాలికల పాఠశాల కళాశాలలో సావిత్రిబాయి ఫూలే జయంతి నిర్వహించారు. ప్రిన్సిపాల్ గంగా శంకర్ కళాశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

బోధన్ టౌన్ : పట్టణంలో అఖిలభారత ప్రజాతంత్ర విద్యార్థి సమైక్య ఏఐఎఫ్‌డిఎస్, అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సమాఖ్య ఏఐఎఫ్డిడబ్ల్యు ఆధ్వర్యంలో సావిత్రిబాయి ఫూలే జయంతి వేడుకలు నిర్వహించారు. జిల్లా కన్వీనర్ మహిళా సంఘం జిల్లా కార్యదర్శి బి.ఉష తదితరులు పాల్గొన్నారు.

జుక్కల్ : ఉపాధ్యాయ వృత్తి చాలా నైపుణ్యంతో కూడుకున్నదని బస్వాపూర్ ఎంపీయుపిఎస్ పాఠశాల హెచ్‌ఎం జయచంద్ తెలిపారు. మండలంలోని కంటాలి ఎంపిపిఎస్ పాఠశాల ఉపాధ్యాయురాలిని తోటి ఉపాధ్యాయులు సన్మానించారు. కార్యక్రమంలో కంఠాలీ గ్రామ హెచ్‌ఎం, ఉపాధ్యాయులు గ్రామస్తులు పాల్గొన్నారు.



పెద్దకొడప్‌గల్: ఉపాధ్యాయురాలిని సన్మానించిన పలువురు



ఎడపల్లిలో...



బోధన్ పట్టణంలో..



జుక్కల్‌లో...

ఉపన్యాస, రాత పరీక్ష పోటీలు

నవతెలంగాణ-బోధన్

ఇంగ్లీష్ టీచర్స్ లాంగ్వేజ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం బోధన్ ఉప విద్యాధికారి కార్యాలయంలో బోధన్, సాలూర మండలాల (ఇంగ్లీష్ ఒలంపియాడ్ రిటన్ టెస్ట్) రాత పరీక్షను, (ఎల క్యూస్షన్)ఉపన్యాస పోటీలను నిర్వహించారు. కార్యక్రమంలో రెండు రకాల పోటీలు నిర్వహించి విజేతలను ప్రకటించారు. ఒలంపియాడ్ రాత పరీక్షలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సాలూర విద్యార్థి ధన్యసాయి ప్రథమ బహుమతి, జడ్పీహెచ్ఎస్ కల్దుర్కి విద్యార్థి సౌజన్య ద్వితీయ బహుమతి, జీహెచ్ఎస్(జేసీ) విద్యార్థిని శృతి తృతీయ బహుమతి గెలుపొందారు. ఉపన్యాస పోటీలలో మొదటి బహుమతి శృతి, ద్వితీయ బహుమతి నవ్య, తృతీయ బహుమతి వైష్ణవి గెలుపొందారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి నాగయ్య, స్థానిక ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాలచంద్రం, మండల ఎల్టా కన్వీనర్ మహేష్ చంద్ర, కో కన్వీనర్ గంధపు సాయిలు, మండలాలలోని ఆంగ్ల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కలిగి ఉండాలి

- శ్రీ వాసవి పాఠశాల విద్యార్థులకు ఆర్టీవోల అవగాహన

నవతెలంగాణ-మద్నూర్

ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమ నిబంధనలు పాటించాలని ట్రాఫిక్ నిబంధనల గురించి ప్రతి ఒక్కరికీ అవగాహన ఉండాలని ఆర్టీఓలు రజిని, గంగామణి అవగాహన కల్పించారు. జాతీయ రహదారి మహోత్సవాలలో భాగంగా రోడ్డు ప్రమాదాలపై మద్నూర్ మండల కేంద్రంలోని శ్రీ వాసవి హైస్కూల్‌లో శుక్రవారం అవగాహనా సదస్సును ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆర్టీవోలు రజిని, గంగామణి రోడ్డు నియమ నిబంధనలపై అవగాహన కల్పించారు. ప్రతి సంవత్సరం ఆరులక్షల మంది రోడ్డు ప్రమాదాలకు గురై మరణిస్తున్నారని తెలిపారు. రోడ్డు ప్రమాదాలు జరగకుండా ట్రాఫిక్ నియమాలు పాటించవలసిన అవసరం ఎంతైనా ఉందని, ట్రాఫిక్ నియమాలు కలిగి ఉండాలని తెలిపారు. ఈ అవగాహనా సదస్సులో పాఠశాల కరస్పాండెంట్ ఉమాకాంత్, పాఠశాల డైరెక్టర్ శశికాంత్, ప్రిన్సిపాల్ వినోద్ కుమార్, స్నేహ, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.



విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న పలువురు

తోటి మిత్రులకు ఆర్థికసాయం

నవతెలంగాణ-పెద్దకొడప్‌గల్

మండల కేంద్రానికి చెందిన గొండ అంజమణి భర్త గొండ సురేందర్ గతేడాది మే 18న పిట్లం మండల కేంద్రం సమీపంలో జాతీయ రహదారిపై ద్విచక్ర వాహనం అదుపుతప్పి మృతి చెందడంతో పెద్దకొడప్‌గల్ జిల్లా పరిషత్ పాఠశాలలో చదువుకున్న అంజమణికి 2006-2007 సంవత్సరం తనతో పాటు చదువుకున్న ఆమె మిత్రులు 27 వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. మిత్రులు మాట్లాడుతూ.. చిన్న వయసులోనే భర్తను కోల్పోయి నలుగురు పిల్లలతో జీవనం సాగించడం భారంగా అవుతుందని తెలుసుకొని తమ వంతుగా ఆర్థిక సహాయం చేశామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో బోడి మల్లికార్జున్, పెద్దపులి గోపి, గొర్రె పండరి తదితరులు పాల్గొన్నారు.

దూపల్లి గ్రామంలో లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో మొబైల్ ఐ క్యాంప్

నవతెలంగాణ-రెంజల్

మండలంలోని దూపల్లి గ్రామంలో లయన్స్ క్లబ్ ఎడపల్లి వారి ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య పరీక్షలు నిర్వహించినట్లు మాజీ సర్పంచ్ శనిగరం సాయిరెడ్డి తెలిపారు. ఈ క్యాంపులో డాక్టర్ అజయ్ కుమార్ 56 మందికి కంటి వైద్య పరీక్షలు నిర్వహించగా.. అందులో 17 మందికి మోతిబిందును గుర్తించినట్లు ఆయన తెలిపారు. వారికి శస్త్ర చికిత్స నిమిత్తం బోధన్ లయన్స్ క్లబ్‌కు రిఫర్ చేసినట్టు ఆయన పేర్కొన్నాడు. ఈ కార్యక్రమంలో ఎడపల్లి లయన్స్ క్లబ్ అధ్యక్షులు మనోజ్ కుమార్, సెక్రటరీ రాకేష్ వర్మ, కోశాధికారి గంగారెడ్డి, పుష్పలత, కాశీనాథ్, ప్రకాష్, శంకర్, మొబైల్ వ్యాన్ సిబ్బంది హనుమంతరావు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

హాస్టళ్లను తనిఖీ చేసిన ఎంఈవో

నవతెలంగాణ-లింగంపేట్

మండల కేంద్రంలోని పలు హాస్టళ్లను మండల విద్యాధికారి షౌకత్ అలీ శుక్రవారం తనిఖీ చేశారు. మండల కేంద్రంలోని కస్తూర్బాగాంధీ గురుకుల పాఠశాలను తనిఖీ చేశారు. విద్యార్థుల హాజరు పట్టికతో పాటు రికార్డులను పరిశీలించారు. విద్యార్థులకు పౌష్టికాహారం అందుతుందా లేదా అని అడిగి తెలుసుకున్నారు. ఉపాధ్యాయుల బోధన ఏ విధంగా ఉందో ఎంతమంది ఉపాధ్యాయులు విధులు నిర్వహిస్తున్నారో వివరాలు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు పౌష్టికాహారం అందించాలని ఆయన ఉపాధ్యాయురాళ్లకు సూచించారు అదేవిధంగా ఎస్సీ బాలుర, బీసీ బాలుర వసతి గృహాలను తనిఖీ చేశారు. విద్యార్థులకు మెనూ ప్రకారం పౌష్టికాహారం అందుతుందా లేదా అని అడిగి తెలుసుకున్నారు. రోజువారీగా విద్యార్థులకు అందించే కూరగాయలను పరిశీలించారు. మెనూ ప్రకారం విద్యార్థులకు పౌష్టికాహారం అందించాలని ఆయన సూచించారు. ఆయన వెంట హాస్టల్ వార్డెన్లు ఉపాధ్యాయురాల్లు ఉన్నారు.



రికార్డులను పరిశీలిస్తున్న ఎంఈవో

యూరియా కోసం లైన్లు



నవతెలంగాణ-ధర్పల్లి

మండలంలోని దుబ్బాక గ్రామంలో శుక్రవారం సొసైటీ నుండి పంపిణీకి వచ్చిన యూరియా సంచులు తీసుకునేందుకు రైతులు, అధికారులు రాకముందే పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. తమకు దొరుకుతుందో లేదో అనుకోని తమతో తెచ్చుకున్న క్యారీ బ్యాగులు, కొందరు బండరాళ్లు, కొందరు ఇటుకలు సీరియల్లో పెట్టి అధికారుల రాకకోసం ఎదురు చూశారు . దీంతో మళ్లీ పాతరోజులు వచ్చాయని అక్కడ కొందరు రైతులు చర్చించుకున్నారు . మరికొద్ది రోజుల్లో పోలీసులను పెట్టి పంపినీ చేస్తారేమో అంటూ ఒకరికొకరు సెటైర్లు వేసుకున్నారు . ఇంతజరిగిన అధికారులు వచ్చి పంపిణీ చేసినప్పటికీ అక్కడ ఉన్నవారందరికి సరిపోలేవని, కొందరు రైతులు యూరియా దొరకక వెదిరిగినట్లు తెలిసింది.

మౌలాలి తాండ పాఠశాలను సందర్శించిన ఎంపీడీవో



నవతెలంగాణ-రెంజల్

మండలంలోని మౌలాలి తాండ గ్రామంలోని ప్రైమరీ పాఠశాలను ఎంపీడీవో వెంకటేష్ జాదవ్, సూపరిండెంట్ హెచ్.శ్రీనివాసులు పాఠశాలను ఆకస్మికంగా తనిఖీచేశారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని, ఉపాధ్యాయులు బాలకృష్ణకు వారు సూచించారు. ఆటపాటలతో వారి సృజనాత్మక శక్తిని వెలికి తీయాలన్నారు. మధ్యాహ్న భోజనం విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించేలా చూడాలని ఉపాధ్యాయునికి సూచించారు. పాఠశాలకు సంబంధించిన సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు.

వివేకానంద హై స్కూల్ లో 'గుడ్ టచ్-బ్యాడ్ టచ్' పై అవగాహన



అవగాహన కల్పిస్తున్న షీటీం

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని వివేకానంద హై స్కూల్ లో శుక్రవారం పోలీస్ కమిషనరేట్ ఆధ్వర్యంలో షీ టీం బృందం 'గుడ్ టచ్ బ్యాడ్ టచ్' అనే అంశాల పైన విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో షీ టీం నిర్వాహకురాలు హరిత పాల్గొని ఆమె మాట్లాడుతూ విద్యార్థులకు 'గుడ్ టచ్ బ్యాడ్ టచ్' అనే అంశాల పైన పూర్తిగా వివరించారు. దానితోపాటు మొబైల్ ఫోన్లలో ఉపయోగించడంతో జరిగే నష్టాలు, గేమ్స్ యాప్స్, ఇంస్టాగ్రామ్, ఇతర సోషల్ మీడియా వంటి యాప్లపైన విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వివేకానంద స్కూల్ కరస్పాండెంట్ లత నారా గౌడ్, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

నేడు జిల్లా స్థాయి సైన్స్ క్విజ్ పోటీలు

నవతెలంగాణ-కంఠేశ్వర్

ప్రొహిబిషన్, ఎక్సైజ్ శాఖ నిజామాబాద్ డివిజన్ ఆధ్వర్యంలో మాదక ద్రవ్యాలు, మత్తు పదార్థాలకు వ్యతిరేకంగా నేడు ఉమ్మడి నిజామాబాద్ జిల్లా స్థాయి సైన్స్ క్విజ్-2025 పోటీని ఖలీల్‌వాడిలో గల రాజీవ్ గాంధీ ఆడిటోరియంలో ఉదయం 9గంటలకు ప్రారంభమవుతుందని నిజామాబాద్ ఎక్సైజ్ డిప్యూటీ కమీషనర్ ఆఫ్ ప్రొహిబిషన్ సోమిరెడ్డి శుక్రవారం ప్రకటనలో తెలిపారు. కామారెడ్డి, నిజామాబాద్ జిల్లాల నుంచి 70 పాఠశాలల నుంచి 550 మంది విద్యార్థులు ఈ పోటీలకు రిజిస్ట్రేషన్ చేసుకోవడం జరిగింది. జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు, అడిషనల్ కలెక్టర్ అంకిత్, కాకతీయ సాండ్ బాక్స్ వ్యవస్థాపకులు రాజు రెడ్డి, జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్, అడిషనల్ డిసిపి బస్వారెడ్డి, డాక్టర్ విశాల్‌లు ముఖ్య అతిథులుగా పాల్గొననున్నారని పేర్కొన్నారు.

పీఆర్టీయూ క్యాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-ఏర్గట్ల/బాల్కొండ/కమ్మర్‌పల్లి

మండలకేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో పీఆర్టీయూ జిల్లా అధ్యక్షులు మోహన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి గంగోనే కిషన్, ఎంఈఓ ఆనంద్ రావ్, కాంప్లెక్స్ హెచ్.ఎం. కృష్ణాచారి చేతుల మీదుగా శుక్రవారం పీఆర్టీయూ క్యాలెండర్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో పీఆర్టీయూ మండలాధ్యక్షులు కృష్ణప్రసాద్, ప్రధాన కార్యదర్శి రాజశేఖర్, రాష్ట్ర నాయకులు లక్ష్మణ్ పటేల్, బోగ లక్ష్మణ్, ఘటాడి భాస్కర్, దశెందర్, రాజేంధర్, జిల్లా నాయకులు గంట అశోక్,సాధుల గంగాధర్, మండల నాయకులు ఇమామోద్దీన్, మమత పాల్గొన్నారు.

బాల్కొండ:పిఆర్‌టియు బాల్కొండ మండల అధ్యక్షులు వేల్పూర్ శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి గడ్డం ప్రతాపరెడ్డి ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని విద్యా వనరుల కేంద్రం వద్ద జిల్లా పీఆర్టీ అధ్యక్షులు పొద్దుటూరు మోహన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి గంగోనె కిషన్, మండల విద్యాశాఖ అధికారి బట్టు రాజేశ్వర్ చేతుల మీదుగా పి ఆర్ టి యు నూతన సంవత్సర (2025) క్యాలెండర్ ను ఆవిష్కరించారు.కార్యక్రమంలో రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు, లక్ష్మణ్ పటేల్, భోజన్న, సురేష్ కుమార్, ప్రశాంత్ కుమార్, ఎస్ .శ్రీనివాస్, ఎం.సాయన్న, అభిమన్యు ,రామ్ కిషన్, రామస్వామి, లక్ష్మీనారాయణ. ఉదయ్, సురేష్ జిల్లా అసోసియేట్ అధ్యక్షులు అశోక్, మండల సొసైటీ అధ్యక్షులు పి.గోపి, కార్యదర్శి ఎం. రాజేశ్వర్, ప్రాథమిక సభ్యులు పాల్గొన్నారు.

కమ్మర్‌పల్లి:వేల్పూర్ మండల పీఆర్‌టియు 2025 సంవత్సరం క్యాలెండర్, టేబుల్ క్యాలెండర్‌ను మండల అభివృద్ధి అధికారి బాలకిషన్, తహసీల్దార్ సంతోష్ చేతుల మీదుగా శుక్రవారం ఆవిష్కరించారు. పలువురికి క్యాలెండర్, టేబుల్ క్యాలెండర్‌లను అందజేశారు. కార్యక్రమంలో మండల సూపరిండెంట్ రవీంద్ర నాయక్, పిఆర్‌టియు మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బోడ దేవానందం, సివి నరసింహారావు, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు కాంతయ్య, శ్రీ హరి చరణ్, విజయ్ కుమార్, రవి కుమార్, రాష్ట్ర ఉపాధ్యక్షులు రవీందర్, రాజేందర్ గౌడ్, రాష్ట్ర కార్యదర్శులు శ్రీదేవి, దత్త ప్రసాద్, జిల్లా కార్యదర్శి నంబి శ్రీనివాస్, మండల మహిళా ఉపాధ్యక్షురాలు శైలజ, రాష్ట్ర సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

మద్నూర్ మార్కెట్ కమిటీ ఇన్చార్జ్ సెక్రటరీగా శ్రీకాంత్

నవతెలంగాణ-మద్నూర్

మద్నూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ ఇన్చార్జి కార్యదర్శిగా శ్రీకాంత్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఇంతకుముందు ఇక్కడ ఇన్చార్జ్ సెక్రటరీగా విధులు నిర్వహించిన రామ్నాథ్ ఉద్యోగ విరమణ పొందడంతో శ్రీకాంత్‌ను బాధ్యతలు స్వీకరించారు. కార్యక్రమంలో మద్నూర్ మార్కెట్ కమిటీ సూపర్‌వైజర్‌లు రామచందర్, సత్యం, కంప్యూటర్ ఆపరేటర్ రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

వినాయక అపార్ట్మెంట్ కమిటీ అధ్యక్షునిగా బుజ్జి రెడ్డి

నవతెలంగాణ-ఆర్మూర్

పట్టణంలోని పెర్కిట్ వినాయక అపార్ట్మెంట్ కమిటీ అధ్యక్షునిగా బుజ్జి రెడ్డిని ఎన్నుకున్నారు. క్యాషియర్‌గా దయానంద్, సెక్రెటరీగా సుదర్శన్‌రెడ్డిలను శుక్రవారం ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అపార్ట్మెంట్ వాసుల సమస్యల పరిష్కారానికి నిర్విరామ కృషి చేస్తానని తెలిపారు.



చిన్నారి సావిత్రిబాయి పూలే

నవతెలంగాణ-నిజామాబాద్

సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా నిజామాబాద్ నగరంలోని నాగారంలో చిన్నారి సావిత్రిబాయి వేషాధారణలో అందరినీ అలరించింది. సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలవేసి నివాళ్లు అర్పించారు. ఇది చూసిన పలువురు చిన్నారి సావిత్రిబాయి పూలేలా ఉందని సంబరపడ్డారు.

డిమాండ్స్‌డేను విజయవంతం చేయండి

- షరతులు లేకుండా రుణమాఫీ చేయండి
- పంటకు గిట్టుబాటు ధరకోసం పోరాడుదాం
- అఖిలభారత ఐక్య రైతు సంఘం నాయకులు



నవతెలంగాణ-జక్రాన్‌పల్లి

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల రైతు వ్యతిరేక విధానాలను నిరసిస్తూ మద్దతు ధరపై రైతుల హక్కుల సాధనకు అఖిలభారత ఐక్య రైతు సంఘం ఆధ్వర్యంలో మండల కేంద్రంలో డిమాండ్స్ డే వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజా పంథా సబ్ డివిజన్ కార్యదర్శి కిషన్ మాట్లాడుతూ.. రైతులను మోసగిస్తూ వస్తున్న నరేంద్ర మోడీ ప్రభుత్వం వైఖరిని మార్చుకోకపోతే పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడుతామని హెచ్చరించారు. ఎన్నికల ముందు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతులకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలని, ఎంఎస్‌పిని చట్టబద్ధత చేయాలని, 200 రోజుల పని దినాలు కార్మికులకు కల్పించాలని, 2006ను అటవీ హక్కుల చట్టాన్ని అమలు చేయాలని, చిన్న సన్నకారు రైతులకు రుణమాఫీ చేయాలని, సామాజిక న్యాయం చేయాలని వారు డిమాండ్ చేశారు. డిమాండ్స్‌డే సందర్భంగా అఖిలభారత ఐక్య రైతు సంఘం ఆధ్వర్యంలో ఈ నెల 9న కలెక్టరేట్ల ముట్టడి కార్యక్రమాన్ని రైతులు, మేధావులు కలిసి విజయవంతం చేయాలని వారు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు ఆకుల గంగన్న, పుప్పాలపల్లి సాయిలు, టీ.గంగాధర్, పుప్పాలపల్లి గంగాధర్ మనోహర్ రాజారాం, మోహన్, ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు

తెలంగాణా ఇంగ్లీష్ ఒలంపియాడ్ పోటీల్లో ఏర్గట్ల జడ్పీహెచ్ఎస్ విద్యార్థులకు బహుమతులు

నవతెలంగాణ-ఏర్గట్ల

ఏర్గట్ల జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో, మండలస్థాయిలో జరిగిన తెలంగాణ ఇంగ్లీష్ ఒలంపియాడ్ పోటీల్లో, విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబర్చి బహుమతులను గెలుపొందారు. తొర్తి జడ్పీహెచ్ఎస్ విద్యార్థులు ఎం.అక్షయ ప్రథమ, కె.సాహితి ద్వితీయ, ఏర్గట్ల విద్యార్థి సందీప్ తృతీయ బహుమతి పొందినట్లు కాంప్లెక్స్ హెచ్.ఎం.కృష్ణాచారి తెలిపారు. ఉపన్యాస పోటీల్లో అక్షయ(తొర్తి)ప్రథమ, ఎం.సందీప్(ఏర్గట్ల) ద్వితీయ, శ్రీనిధి (ఏర్గట్ల)తృతీయ బహుమతి గెలుపొందారని అన్నారు. కార్యక్రమంలో ఎంఈఓ ఆనంద్ రావ్, పీఆర్టీయూ జిల్లా అధ్యక్షులు మోహన్ రెడ్డి, కార్యదర్శి కిషన్, మండల ఇంగ్లీష్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కొడంగల్ నిధుల్లో 25 శాతం తెచ్చిన

కాంగ్రెస్ నాయకులను బహిరంగంగా సన్మానిస్తా

- అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ



మాట్లాడుతున్న ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

ముఖ్యమంత్రి నియోజకర్గానికి పోయిన నిధుల్లో కనీసం 25శాతం నిధులు తెచ్చే దమ్ము కాంగ్రెస్ నాయకులకు ఉందా అని అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ ప్రశ్నించారు. కాంగ్రెస్ నాయకులు నిజంగా అలా నిధులు తెస్తే తాను స్వయంగా బహిరంగ సభ పెట్టి సన్మానం చేస్తానని తెలిపారు. భారతీయ జనతా పార్టీ ఇందూర్ జిల్లా పార్టీ కార్యాలయంలో సావిత్రి బాయి పూలే 194వ జయంతి సందర్భంగా ఎమ్మెల్యే ధన్‌పాల్ ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం మీడియా సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతు.. ఇందూర్ నియోజకవర్గం అభివృద్దే లక్ష్యంగా, నగరంలో ఆగిపోయిన పనులను ప్రారంభించే దిశగా, పెండింగ్‌లో ఉన్న నిధుల మంజూరుకై నిరంతరం ప్రభుత్వంతో మాట్లాడుతు సంబంధిత మంత్రులకు, ముఖ్యమంత్రి దృష్టికి తీసుకుపోతున్నానని, నియోజకవర్గం అభివృద్ధి పై ఎప్పటికప్పుడు జిల్లా అధికారులతో సమీక్షలు నిర్వహించి డివిజన్ల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నానని నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ అన్నారు.

నియోజకవర్గానికి రావాల్సి టియుఎఫ్‌ఐడిసి ఫండ్ 60 కోట్లు గత ప్రభుత్వం హయాంలో డివిజన్ కు కోటి రూపాయల చొప్పున మంజూరు చేస్తే కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక వాటిని నిలిపేసి అభివృద్ధికి అడ్డుగా నిలిచింది వాస్తవమని అన్నారు. పెండింగ్ లో ఉన్న టియుఎఫ్‌ఐడిసి ఫండ్ 60 కోట్ల బకాయి కొట్లాడి తెచ్చానని తెలిపారు. దానికి సంబందించిన జీఓ కాపీ, ప్రభుత్వానికి ఇచ్చిన లేఖను మీడియకి చూపించారు.

దాన్ని కాంగ్రెస్ నాయకులు ఏదో కొత్తగా, కొత్త సంవత్సరంకి బహుమతి ఇచ్చినం అని మతి లేని మాటలు మాట్లాడటం సమంజసం కాదన్నారు. గత ప్రభుత్వం హయాంలో ఇచ్చిన ఉద్యోగ నోటిఫికేషన్ కు అపాయింట్మెంట్ లెటర్స్ ఇచ్చి 50వేల ఉద్యోగాలు ఇచ్చినంఅని నిరుద్యోగులను మోసం చేస్తున్నారని, అసలు కాగ్రెస్ ఏడాది లో ఇస్తానన్న 2లక్షల ఉద్యోగాలు ఎక్కడ పోయినాయి అని ప్రశ్నించారు. స్పెషల్ ఫండ్ పేరుతో వచ్చిన 10 కోట్లు ఓడిపోయిన ఎమ్మెల్యే అభ్యర్థి చేతులో పెడితే దానికి లెక్క లేదు పత్రం లేదని, ఎక్కడ అభివృద్ధి పనులకు వాటిని ఖర్చు చేసారో కాంగ్రెస్ నాయకులు సమాధానం చెప్పాలని అనానరు. . కాంగ్రెస్ నాయకులు చేసే కమిషన్ల దోపిడీకి కాంట్రాక్టర్లు ముందుకు వచ్చే పరిస్థితి లేదని, పెండింగ్ లో ఉన్నకాంట్రాక్టర్ల బిల్లులు మంజూరుకి కమిషన్లకు కసరత్తులు చేస్తున్నారని అన్నారు.

జిల్లాలో పేరుకే కాంగ్రెస్ నాయకులు పెద్ద పదవుల్లో ఉన్నారు కాని జిల్లా అభివృద్ధికి తెచ్చిన నిధులు సూన్యం అని అన్నారు పీసీసీ అధ్యక్షులు ఒకాయన, కామారెడ్డిలో చెల్లని రూపాయి ఇక్కడ ఓడిపోయిన ఎమ్మెల్యే అభ్యర్థి ప్రభుత్వ సలహాదారుడు ఒకాయన, ఇద్దరు ఉన్న ఇందూర్ ను పట్టించుకునే సోయి లేదని మండిపడ్డారు. కార్యక్రమంలో బిజెపి కార్పొరేటర్లు, మండల అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇండ్ల సర్వే క్రాస్ చెకింగ్

నవతెలంగాణ-రెంజల్

జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఇటీవల నిర్వహించిన ఇందిరమ్మ ఇళ్ల సర్వే క్రాస్ చెకింగ్ చేయాలని ఆదేశాల మేరకు ఎంపీడీవో వెంకటేష్ యాదవ్ శుక్రవారం మండలంలోని మౌలాలి తాండ, తాడ్‌బిలోలి గ్రామాలలో క్రాస్ చెకింగ్ నిర్వహించారు. ఇటీవల గ్రామ కార్యదర్శులు ఇందిరమ్మ ఇండ్ల సర్వేను పూర్తి చేసిన నేపథ్యంలో క్రాస్ చెకింగ్ చేసినట్టు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్ శ్రీనివాస్ పాల్గొన్నారు.


టీయుఎఫ్ఐడీసి ఫండ్ టెండర్ ప్రక్రియ పూర్తిచేయాలి

పబ్లిక్ హెల్త్, మున్సిపల్ ఇంజనీరింగ్ అధికారులతో సమీక్ష

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

సుభాష్ నగర్ అర్బన్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పబ్లిక్ హెల్త్ అధికారులు, మున్సిపల్ ఇంజనీరింగ్ అధికారులతో ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ సమీక్షా సమావేశం నిర్వహించారు. అమృత్ 2 పథకం కింద నగరంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, మ్యాన్ హోల్స్ పనులు త్వరతగతిన పూర్తి చేయాలనీ సూచించారు. వాటర్ వర్క్స్, వాటర్ ట్యాంక్‌ల నిర్మాణం నాణ్యతతో చేపట్టాలని ప్రజలకు ఉపయోగంలోకి తీసుకురావాలని సూచించారు. అమ్మ వెంచర్‌లో బ్రిడ్జ్ నిర్మాణం అయినప్పటికీ చిన్న చిన్న మైనర్ వర్క్ ఉండటంతో ప్రారంభనికి నోచుకోపోవడంపై అసహనం వ్యక్తం చేశారు. త్వరతగతిన పనులు పూర్తి చేసి ప్రారంభించాలని ఆదేశించారు. టీయుఎఫ్ఐడీసి ఫండ్ ద్వారా వచ్చిన 60 కోట్లు, డివిజన్‌కు కోటి రూపాయలు త్వరతగతిన టెండరింగ్ ప్రక్రియ పూర్తి చేసి నాణ్యతతో కూడిన సీసీ, డ్రైనేజీ, కల్వర్ట్ నిర్మాణ పనులు చేపట్టాలని అధికారులకు సూచించారు. ప్రజాఅవసరాలకు అనుగుణంగా చేపట్టే పనులు అధికారులు, కాంట్రాక్టర్లు చిత్తశుద్ధితో పని చేయాలనీ సూచించారు. కార్యక్రమంలో పబ్లిక్ హెల్త్ అండ్ ఇంజనీరింగ్ ఈఈ తిరుపతి రెడ్డి, డిఈ నగేష్, సిబ్బంది ఏఈఈలు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి క్రీడల్లో ప్రతిభ కనబరిచిన అభ్యాస విద్యార్థులు



విద్యార్థులను అభినందిస్తున్న కరస్పాండెంట్, ఉపాధ్యాయులు

నవతెలంగాణ నిజామాబాద్ సిటీ

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన సీఎం కప్ లో అభ్యాస పాఠశాల కు చెందిన విద్యార్థులు చదరంగం లో అభిజిత్ జిల్లా స్థాయిలో 1వ స్థానం, రాష్ట్ర స్థాయిలో 3వ స్థానం, ఫుట్‌బాల్ విభాగంలో సాయిసమీక్ష కు రాష్ట్ర స్థాయిలో 2వ స్థానం, స్విమ్మింగ్ విభాగంలో అన్మోల్ రాష్ట్ర స్థాయిలో 3వ స్థానం, టేబుల్ టెన్నిస్‌లో జి. ఆశ్రిత రాష్ట్ర స్థాయి లో గెలుపొందారు గెలుపొందిన విద్యార్థులను అభ్యాస స్కూల్ కరస్పాండెంట్ అన్నపూర్ణ ప్రశంసించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు చదవడంలోనే కాదు క్రీడాల లోను మంచి స్ఫూర్తితో ముందుకు వెళ్తున్నారని, క్రీడలు విద్యార్థులకు ఉత్సాహాన్ని, ఉల్లాసాన్ని అందిస్తాయని అన్నారు. కార్యక్రమంలో కరస్పాండెంట్ అన్నపూర్ణ, ఇంచార్జి మాదవి, పిఇటి ఆకుల నాగరాజు అభ్యాస స్కూల్ ఉపాధ్యాయులు సిబ్బంది పాల్గొన్నారు.

బీఎడ్ రివాల్యుయేషన్ నోటిఫికేషన్ విడుదల

నవతెలంగాణ-డిచ్‌పల్లి

తెలంగాణ యూనివర్సిటీ పరిధిలోని బి.ఎడ్ రెండవ సెమిస్టర్ రెగ్యులర్ థియరీ రివాల్యుయేషన్ నోటిఫికేషన్ శుక్రవారం విడుదల చేశారు. సెప్టెంబర్ - 2024 పరీక్షకు హాజరైన వారు మాత్రమే దరఖాస్తు చేసుకోనుటకు అర్హులు.ఒక్క పేపర్ కు 500 రూపాయలు రివాల్యుయేషన్ ఫామ్ కు 25 రూపాయలు చెల్లించాల్సి ఉంటుంది. దరఖాస్తు చేయాల్సిన చివరి తేదీ 09-01-2025 నాటికని తెలంగాణ యూనివర్సిటీ పరీక్షల నియంత్రధికారిని ప్రొఫెసర్ డాక్టర్ ఎం అరుణ ఒక ప్రకటననలో తెలిపారు. పూర్తి వివరాలు తెలంగాణ వర్సిటీ వెబ్సైట్లో పొందుపరచడం జరిగిందని కంట్రోల్ పేర్కొన్నారు.

పీజీ ఐదు సంవత్సరాల ఇంటిగ్రేటెడ్ కోర్స్ పరీక్షల తేదీ ప్రకటిన తెలంగాణ యూనివర్సిటీ పరిధిలోని పీజీ- ఒకటవ మూడవ సెమిస్టర్ రెగ్యులర్ (థియరీ మరియు ప్రాక్టికల్) పరీక్షలు ఎంఏ, ఎమ్మెస్‌డబ్ల్యూ, ఎంకాం, ఎంబీఏ, ఎంసీఏ, ఐదు సంవత్సరాల ఇంటిగ్రేటెడ్ కోర్స్(ఏపీ ఈపిసిహెచ్, ఐఎంబిఏ) (మొదటి సెమిస్టర్ ఎల్ఎల్‌బి) ఐదు సంవత్సరాల ఇంటిగ్రేటెడ్ కోర్స్(ఐఎంబిఏ) ఏడవ, తొమ్మిదవ సెమిస్టర్ పరీక్షలు జనవరి 20 నుండి జనవరి 31 వరకు జరుగుతాయని పరీక్షల నియంత్రణ అధికారిని ప్రొఫెసర్ డాక్టర్ ఎం.అరుణ తెలిపారు. పూర్తి వివరాలు తెలంగాణ వర్సిటీ వెబ్సైట్లో పొందుపరచడం జరిగిందని కంట్రోలర్ తెలిపారు.

షరతులు లేకుండా బీడీ కార్మికులకు జీవనభృతి

- తెలంగాణ ప్రగతిశీల బీడీ వర్కర్స్ యూనియన్ ఎంపీడీవో కార్యాలయం వద్ద ధర్నా

నవతెలంగాణ-ముప్కాల్

తెలంగాణ ప్రగతిశీల బీడీ వర్కర్స్ యూనియన్ టీయూసీఐ ఆధ్వర్యంలో శుక్రవారం మండల కేంద్రంలోని మండల ప్రజాపరిషత్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించి ఎంపీడీఓ నరేష్ ఆనంద్ కు వినతిపత్రం అందజేసినట్టు తెలంగాణ ప్రగతిశీల బీడీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి యం.ముతెన్న అన్నారు. ఈ సందర్భంగా తహసీల్దార్ కృష్ణకు బీడీ కార్మికులతో కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరం దాటిందని, ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలుచేయడం లేదని తెలిపారు. సుమారు రాష్ట్రంలో 7 లక్షల మందికిపైగా బీడీ కార్మికులు పనిచేస్తున్నట్లు గుర్తుచేశారు. నిజామాబాద్ జిల్లాలోనే 3లక్షల వరకు బీడీ కార్మికులు ఉన్నారని, ఎన్నికల్లో వీరి ఓట్ల కోసం కార్మికులకు జీవనభృతి రూ.4,016 రూపాయలకు పెంచుతామని హామీ ఇచ్చారన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం 2014కు ముందు పీఎఫ్ నంబర్ ఉన్నవారికే మాత్రమే ఇవ్వడం మూలంగా అనేక మంది కార్మికులు నష్టపోయారని తెలిపారు. 2014 తర్వాత వచ్చిన కొత్త పీఎఫ్ నంబర్ ఉన్న వారికి కూడా జీవనభృతి ఇవ్వాలని డిమాండ్ చేశారు. తక్షణమే బీడీ పరిశ్రమలో పనిచేస్తున్న కార్మికులందరికీ నెలకు రూ.4,016 జీవన భృతి ఎలాంటి షరతులు లేకుండా ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో యూనియన్ నాయకులు ఎండీ. నజీర్, తుర్పటి శ్రీనివాస్, నిమ్మల నిఖిల్, రియన, కవిత, స్వప్న, మంజుల, రిషిత, గంగు, మానస తదితరులు పాల్గొన్నారు.

ఆత్రేయ హైస్కూల్లో

ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు



ఉపాధ్యాయులుగా మారిన విద్యార్థులు

నవతెలంగాణ-ఆర్మూర్

పట్టణంలోని ఆత్రేయ హై స్కూల్‌లో ఉపాధ్యాయుని దినోత్సవ వేడుకలు శుక్రవారం నిర్వహించారు. చిన్నారులు ఉపాధ్యాయులుగా మారి చాలా చక్కగా బోధించారు. జీవితాన్ని ఇచ్చే గురువుల యొక్క విలువ ఈరోజు గ్రహించామని విద్యార్థులు చెప్పారు. ఉల్లాసంగా ఉత్సాహంగా ఆటపాటలతో వేడుకను నిర్వహించారు. ఈ సందర్భంగా డైరెక్టర్ మాధురి, ప్రిన్సిపాల్ నరేష్ లు మాట్లాడుతూ.. అన్నిటికన్నా పవిత్రమైన వృత్తి ఉపాధ్యాయ వృత్తి అలాంటి వృత్తికి అంకితభావంతో సేవ చేస్తున్న ఉపాధ్యాయులందరికీ హృదయపూర్వకంగా శిరస్సు వంచి నమస్కరిస్తున్నట్టు తెలిపారు. ఆడపిల్లలకు అక్షర ప్రదాత సావిత్రీబాయి పూలే అన్నారు. మహోన్నత చరిత్ర కలిగిన ఉన్నతురాలి స్ఫూర్తి చిరకాలం సువర్ణాక్షరాలతో లిఖించతగ్గదని అన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయ బృదం వంశీ, ధనలక్ష్మి, శివాని, భవాని, సౌమ్య ప్రణీత, రుతిక, రవళి, స్వరూప, రజని, దాక్షయని, తదితరులు పాల్గొన్నారు.

డిమాండ్‌డే వాల్ పోస్టర్లు ఆవిష్కరణ

నవతెలంగాణ-ఆర్మూర్ (వేల్పూర్)

మండలంలోని అమీనాపూర్ గ్రామంలో అఖిలభారత ఐక్య రైతు సంఘం ఆర్మూర్ ఏరియా కమిటీ ఆధ్వర్యంలో 9న డిమాండ్ డే పోస్టర్‌ను శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అఖిలభారత ఐక్య రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి బిదేవరా మాట్లాడుతూ.. మోడీ పాలనలో కార్పొరేట్లకు లబ్ధి చేకూర్చడం తప్ప రైతులు, పేదలకు ఒరిగింది ఏమీ లేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రైతులకు రూ.2లక్షలు రుణమాఫీ చేస్తానని ఎన్నికల్లో వాగ్దానం చేసింది కానీ సంవత్సరం గడుస్తున్నా ఇప్పటివరకు 50 శాతం కూడా మాఫి కాలేదని వెంటనే అందరికీ రుణమాఫీ చేయాలని తెలిపారు. రైతులకు రైతు భరోసా కింద ఎకరానికి రూ.15 వేలు ఇస్తామని చెప్పి ఇవ్వలేదు. రేపు జరగబోయే మంత్రివర్గ సమావేశంలో పై అంశాలను పరిగానలోకి తీసుకొని అమలు చేయాలని డిమాండ్ చేశారు. మూడెకరాల కంటే తక్కువ భూమి ఉన్నటువంటి పేదలందరికీ రూ.12 వేలు జీవన భృతిని ఇవ్వాలని డిమాండ్ చేశారు. మోడీ ప్రభుత్వం దొడ్డి తారున తెస్తున్న రైతు వ్యతిరేక మూడు నల్ల చట్టాలను ఉపసంహరించుకోవాలని, పార్లమెంట్‌లో కనీస మద్దతు ధరల చట్టాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ డిమాండ్ల కొరకు దేశవ్యాప్తంగా అఖిలభారత ఐక్య రైతు సంఘం జాతీయ కమిటీ పిలుపులో భాగంగా జనవరి 9న రాష్ట్రంలోని వివిధ జిల్లా కేంద్రాలలో రైతులు రైతు కూలీలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో ఏరియా కార్యదర్శి యు.రాజన్న, కోశాధికారి రమేష్, నాయకులు పాల్గొన్నారు.

5
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నిజామాబాద్-కామారెడ్డి
శనివారం | జనవరి 04, 2025 | www.navatelangana.com

అదనపు కలెక్టర్‌ను కలిసిన ఎల్లారెడ్డి మాజీ మున్సిపల్ చైర్మన్

నవతెలంగాణ-ఎల్లారెడ్డి(లింగంపేట్)

ఎల్లారెడ్డి మాజీ మున్సిపల్ చైర్మన్ కుడుముల సత్యనారాయణను కామారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస్‌రెడ్డిని శుక్రవారం మర్యాద పూర్వకంగా కామారెడ్డి కలెక్టర్ కార్యాలయంలో కలిశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్‌కు శాలువాతో సన్మానించి, నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఆయనతో పాటు ఎల్లారెడ్డి మాజీ జడ్పీటీసీ సామెల్, వెల్లుట్ల మాజీ సర్పంచ్ గంట రాజేశ్వరి, సాయిలు తదితరులున్నారు.


అదనపు కలెక్టర్‌ను సన్మానించిన మాజీ మున్సిపల్ చైర్మన్

బయటపడ్డ పురాతనమైన శివలింగం

నవతెలంగాణ-పెద్దకొడప్గల్

మండల కేంద్రంలోని బోయవాడలో పురాతన శివలింగం బయటపడింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. మండల కేంద్రానికి చెందిన శంకర్ గౌడ్ అనే వ్యక్తికి శివలింగం ఆనవాళ్ళు కనిపించడంతో స్థానిక జనాలతో కలిసి తవ్వకం చేపట్టారు. దీంతో పురాతన శివలింగం బయట పడింది. అనంతరం శివలింగానికి ప్రత్యేక పూజలు చేశారు.




నిజామాబాద్ సిటీ : సావిత్రి బాయి చిత్రపటానికి పూలమాలవేసిన పలువురు


నిజాంసాగర్‌లో..


బాల్కొండలో...


ఆర్మూర్‌లో...

మహిళల విద్యాభివృద్ధికి కృషి చేసిన ధీశాలి సావిత్రిబాయి ఫూలే

- ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు
- నివాళ్లుఅర్పించిన కలెక్టర్, జిల్లా అధికారులు
- మహిళ ఉపాధ్యాయులకు సన్మానం

నవతెలంగాణ-విలేకరుల బృందం

సావిత్రి బాయి పూలే 194వ జయంతిని శుక్రవారం స్కూళ్లలో ఘనంగా నిర్వహించారు. ఆమె చిత్రపటాలు, విగ్రహాలకు పూలమాలలువేసి నివాళ్ల అర్పించారు. మొదటి మహిళా ఉపాధ్యాయురాలిగా మహిళల విద్యకోసం కృషిచేశారని అన్నారు. ఆమె చరిత్రను తెలుసుకోవాలని, ఆమె ఆశయ సాధనకోసం కృషిచేయాలని కోరారు. ఆమె జయంతిని రాష్ట్రప్రభుత్వం మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రకటించడంతో ప్రభుత్వ ప్రయివేటు పాఠశాలల్లో మహిళా ఉపాధ్యాయులను సన్మానించారు.

నిజామాబాద్ సిటీ : ప్రముఖ సంఘ సంస్కర్త సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలను గురువారం నిజామాబాద్ సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం (కలెక్టరేట్)లో ఘనంగా నిర్వహించారు. ప్రధాన సమావేశ మందిరంలో జరిగిన ఈ కార్యక్రమంలో సావిత్రిబాయి పూలే చిత్రపటానికి అదనపు కలెక్టర్ అంకిత్, జిల్లా అధికారులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అట్టడుగు వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన మహనీయురాలు సావిత్రిబాయి పూలే అని కొనియాడారు. అనేక ఆంక్షలతో కూడిన నాటి సమాజంలోనూ తన భర్త జ్యోతిరావు పూలే ప్రోత్సాహంతో సావిత్రిబాయి చదువు నేర్చుకుని ఉపాధ్యాయురాలు అయ్యారని గుర్తు చేశారు. విద్యను అభ్యసిస్తేనే స్త్రీ విముక్తి సాధ్యమవుతుందని గ్రహించిన సావిత్రిబాయి, సాటి మహిళలను విద్యావంతులుగా తీర్చిదిద్దాలనే సంకల్పంతో బాలికల పాఠశాలను ప్రారంభించి మహిళా చైతన్యానికి బాటలు వేశారని, తద్వారా ఆధునిక భారతదేశంలో మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలిగా కీర్తి గడించారని అన్నారు. అస్పృశ్యత, అంటరానితనం, కులవివక్షత వంటి సామాజిక రుగ్మతలను నిర్మూలించేందుకు పూలే దంపతులు చేసిన పోరాటం, చూపిన తెగువ స్ఫూర్తిదాయకమని అన్నారు. ఆనాటి ఆధిపత్య వర్గాల సామాజిక కట్టుబాట్ల కారణంగా ఎన్ని అవాంతరాలు ఎదురైనా, వాటిని లెక్కచేయకుండా మహిళల విద్యాభివృద్ధికి అకుంఠిత దీక్షతో కృషి చేసిన ధీశాలి సావిత్రిబాయి పూలే అని ప్రశంసించారు. ఆ మహనీయురాలి స్ఫూర్తితో మహిళల అభ్యున్నతి కోసం కృషి చేయాలని, అప్పుడే ఆమె ఆశయ సాధనకు కృషి చేసినట్లు అవుతుందని అన్నారు. సావిత్రిబాయి సేవలను గుర్తించిన రాష్ట్ర ప్రభుత్వం ఇకనుండి ఆమె జయంతిని పురస్కరించుకుని ప్రతియేటా జనవరి 3 వ తేదీన మహిళా ఉపాధ్యాయ దినోత్సవం నిర్వహించాలని నిర్ణయించిందని తెలిపారు. ఈ సందర్భంగా ఉత్తమ ఉపాధ్యాయినులుగా ఎంపికైన సాలూర ఎం.ఈ.ఓ మంజూష, వేల్పూర్ ఎంఈఓ రేణుక, సుద్దపల్లి గిరిజన ఆశ్రమ పాఠశాల పీ.డీ సంధ్యారాణి, నాగారం ఉర్దూ మీడియం రెసిడెన్షియల్ పాఠశాలకు చెందిన హలీమా బేగం, బాల్కొండలోని జ్యోతిబాపూలే బాలికల పాఠశాల ఉపాధ్యాయిని ఎల్.ఉమాదేవి, జూనియర్ లెక్చరర్ నూరున్నీసా బేగం, జాతీయ గ్రహీత విజయలక్ష్మి, రాష్ట్రస్థాయిలో అవార్డు పొందిన ఏ.స్వరూపలను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారిణి కృష్ణవేణి, జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్, జిల్లా ఇన్ఫర్మేటిక్ ఆఫీసర్ మధు, డీఎంహెచ్ఓ డాక్టర్ రాజశ్రీ, కలెక్టరేట్ ఏ.ఓ ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

టీడీపి ఆధ్వర్యంలో...

టిడిపి నిజామాబాద్ పార్లమెంట్ కన్వీనర్ దేగాం యదాగౌడ్ సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. సావిత్రిబాయి పూలే జయంతిని మహిళ అధ్యాపక దినోత్సవంగా ప్రకటించడాన్ని స్వాగతిస్తున్నామన్నారు. కార్యక్రమంలో వినోద్ కుమార్, అంబిక సత్యనారాయణ, బొబ్బా నరసింహ రావు, శంకర్ ముదిరాజ్, లవంగ రాజు, ఇప్పలపల్లి విష్ణు, బాలాజీ గౌడ్, రాజేశ్వర్ గుప్త, గోపి, సురేష్, తదితరులు పాల్గొన్నారు.

సిపిఐ ఆధ్వర్యంలో...

సిపిఐ ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి పి.సుధాకర్, సిపిఐ నగర కార్యదర్శి వై.ఓమయ్య, నాయకులు బి రఘురాం అంజలి ఫిరోజ్ ఆలీ, దేవేందర్, సాయినాథ్ పాల్గొన్నారు

సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో...

సిపిఐ ఎం ఎల్ న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో నిజామబాద్ నగరంలో సావిత్రిబాయి పూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో న్యూ డెమోక్రసీ నాయకులు ఎం శివకుమార్, గొంట్యాల రమేష్, రాజు, పిడిఎస్‌యూ జిల్లా ప్రధాన కార్యదర్శి జన్నరాపు రాజేశ్వర్, వీరయ్యఅంజయ్య పాల్గొన్నారు.

జిల్లా కేంద్ర గ్రంథాలయంలో....

నిజామాబాదు జిల్లా కేంద్ర గ్రంథాలయం లో సావిత్రీ బాయి పూలే జయంతిని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంత రెడ్డి రాజారెడ్డి జ్యోతిప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్ర్యమంలో అసిస్టెంట్ లైబ్రేరియన్ బి.తారకం, కార్యాలయ జూనియర్ అసిస్టెంట్ సి. రాజేశ్వర్, శ్రీకాంత్, రికార్డ్ అసిస్టెంట్ శ్రీనివాస్, గ్రంథాలయ సిబ్బంది, పాఠకులు పాల్గొన్నారు

మెడికల్ కళాశాలలో....

సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా మెడికల్ కళాశాలలో పలువురు మహిళా అధ్యాపకులకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ శివప్రసాద్, డాక్టర్ నాగమోహన్, డాక్టర్ తిరుపతిరావు, కళాశాల అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

శంకర్ భవన్ స్కూల్లో....

సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా మహిళా ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా స్థానిక ఉన్నత పాఠశాల కోటగల్లిలో ఉపాధ్యాయినులను సన్మానించారు. కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయుడు మల్లేశం, సీనియర్ ఉపాధ్యాయినిలు శాంతాబాయి, శ్రీలక్ష్మి, సునీత, స్వర్ణలత, రజిని, సున్నిత, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. విద్యార్థులకు ఉపన్యాస పోటీలు నిర్వహించారు.

ప్రభుత్వ జూనియర్ బాలికల కళాశాలలో...

సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా ప్రభుత్వ జూనియర్ కళా కళాశాలలో ఉపాధ్యాయ దినోత్సవం నిర్వహించారు మహిళా అధ్యాపకులకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ బుద్ధిరాజ్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఆర్మూర్ : సావిత్రిబాయి పూలే జయంతిని సిపిఐ(ఎం) శాస్త్రి నగర్ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు కుతాడి ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు. పట్టణంలోని శ్రీ భాషిత పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో ప్రవాస భారతీయుల హక్కుల సంక్షేమ వేదిక నాయకులు కోటపాటి, పాఠశాల కరస్పాండెంట్ పోలపల్లి సుందర్ ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు. పట్టణంలోని ఆక్స్‌ఫర్డ్ పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం మానస గణేష్, పద్మ ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

ఆర్మూర్ : మున్సిపల్ పరిధిలోని పెర్కిట్ ఉన్నత పాఠశాలలో సావిత్రి బాయి పూలె జయంతి సందర్భంగా ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ అధ్యక్షతన మహిళా ఉపాధ్యాయ దినోత్సవం నిర్వహించారు. పదవ తరగతి విద్యార్థులకు స్వయం పాలన దినోత్సవం నిర్వహించారు. విజేతలకు బహుమతి ప్రదానం చేశారు. కార్యక్రమంలో మహిళా ఉపాధ్యాయినులకు సన్మానించారు.

(వేల్పూర్)ఆర్మూర్ : మండలంలోని మోతే ఉన్నత పాఠశాలలో సావిత్రిబాయి పూలే చిత్రపటానికి ప్రధానోపాధ్యాయులు వైద్య గణేష్ పూలమాలవేసి సభను ప్రారంభించారు. అనంతరం విద్యార్థులకు సావిత్రిబాయి పూలే జీవిత చరిత్రను తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు కృష్ణవేణి, కవిత, శ్రావణిలను సన్మానించారు.

ముఖ్యమంత్రితో కలిసి నివాళులర్పించిన సునీల్ కుమార్

కమ్మర్‌పల్లి : సామాజిక సంఘ సంస్కర్త, ఆధునిక భారత తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే జయంతి వేడుకల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో కలిసి బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ సునీల్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జూబ్లీహిల్స్‌లోని ముఖ్యమంత్రి నివాసంలో సావిత్రిబాయి పూలే చిత్రపటానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో కలిసి ముత్యాల సునీల్ కుమార్ ఘనంగా నివాళులు అర్పించారు.

కమ్మర్‌పల్లి : మండలంలోని ఉప్లూర్ ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం సావిత్రిబాయి పూలే జయంతి నిర్వహించారు. మహిళా ఉపాధ్యాయ దినోత్సవంను పురస్కరించుకొని పాఠశాలలోని మహిళ ఉపాధ్యాయులు సుమలత, శిరీషలను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజన్న మాట్లాడుతూ భారతదేశంలో మొదటి మహిళా ఉపాధ్యాయురాలు , స్త్రీ అభ్యున్నతికి, లింగ సమానత్వానికి, మహిళా విద్య కోసం, స్త్రీ జనోద్ధరణకు, దళితుల అభ్యున్నతికి జీవితాన్ని అంకితం చేసిన త్యాగమయి సావిత్రిబాయి పూలే అని కొనియాడారు. సావిత్రిబాయి పూలే జయంతిని మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా జరుపుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా ఉత్తర్వులను జారీ చేసిందన్నారు. మహిళాసాధికారత సంపూర్ణంగా సాధించడానికి మహిళా ఉపాధ్యాయుల పాత్ర తప్పనిసరి అన్నారు. నేటికీ భారతదేశంలో పూర్తిస్థాయిలో లింగ సమానత్వం సాధించబడలేదని, స్త్రీ పట్ల వివక్ష కొనసాగుతూనే ఉన్నదన్నారు. ఇటువంటి రుగ్మతలను సమాజం నుండి తొలగించాలని ప్రతి ఒక్కరం గుర్తు చేసుకోవాల్సిన రోజు సావిత్రిబాయి పూలే జయంతి అని అన్నారు. మహిళలు విద్యావంతులు పదవులు, ఉద్యోగాల్లో సమాన అవకాశాలు, ప్రాతినిధ్యం పొందడానికి మార్గం ఏర్పడుతుందని తెలిపారు. కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు గిరిధర్, ఉపాధ్యాయులు శ్రీనివాస్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

ఐద్వా ఆధ్వర్యంలో...

కంఠేశ్వర్ : మొట్టమొదటి పంతులమ్మగా నిలిచిన మహిళా సావిత్రిబాయి పూలే 194వ జయంతి సందర్భంగా ఐద్వా ఆధ్వర్యంలో అంబేద్కర్ కాలనీలో గల సావిత్రిబాయి పూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఐద్వా జిల్లా కార్యదర్శి సుజాత మాట్లాడుతూ.. మన దేశంలో చదువు అంటే ఎలా ఉంటదో స్వేచ్ఛ అంటే ఏంటో తెలువని పరిస్థితుల్లో జ్యోతిబాపూలే తన భార్య సావిత్రిబాయి పూలేకు చదువు నేర్పించి కులాలకు మతాలకు భిన్నంగా 1847 లో అట్టడుగు కులాల బాలికలకోసం పాఠశాల ప్రారంభించి భారతదేశానికి మొట్టమొదటి ఉపాధ్యాయురాలుగా పరిచయం చేశారన్నారు. ఈ త్యాగాన్ని వృధా కానీయకుండా ఆడపిల్లలకు చదువు నేర్పించి సమాన హక్కుల కోసం చెయ్యి చెయ్యి కలిపి వారి ఆశయాలను ముందుకు తీసుకుపోవాల్సిన బాధ్యత మనపై ఉందని అన్నారు. వారి ఆశయాల కోసం ఐద్వాగా తమ వంతు కృషి చేస్తామని అన్నారు. ప్రవేట్ స్కూళ్లకు పర్మిషన్ ఇచ్చి ప్రభుత్వ పాఠశాలలు మూతపడేవిధంగా ఈ ప్రభుత్వాలు పాలన చేస్తున్నాయన్నారు. కాబట్టి పేద విద్యార్థులకు విద్య అందే విధంగా ప్రభుత్వాలపై ఒత్తిడి తీసుకొచ్చి నాణ్యమైన విద్యను పేదలకు అందించేవరకు ఐద్వా గా పోరాటాలు నిర్వహిస్తామని అన్నారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షురాలు అనిత జిల్లా కమిటీ సభ్యులు మాధవి నాయకులు స్వప్న, సంతోషి, శ్రావ్య తదితరులు పాల్గొన్నారు.

బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో...

భారతదేశ తొలి మహిళా ఉపాధ్యాయురాలు మాత సావిత్రిబాయి పూలే జయంతిని పురస్కరించుకొని నిజామాబాద్ అసోసియేషన్ ఆధ్వర్యంలో చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్షులు మల్లెపూల జగన్మోహన్‌గౌడ్ మాట్లాడుతూ.. భారతదేశ తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే అని మహాత్మ జ్యోతిరావు పూలే సావిత్రిబాయి పూలే కలిసి ఆ రోజుల్లో సత్యశోధక పాఠశాలలు ఏర్పాటు చేసి మహిళలకు విద్యపై ఎంతో పోరాటం చేశారని తెలిపారు. కార్యక్రమంలో బార్ ప్రధాన కార్యదర్శి వసంతరావు, కోశాధికారి దీపక్, లైబ్రరీ సెక్రెటరీ పిల్లి శ్రీకాంత్, డాక్టర్ పులి జైపాల్, సి. హెచ్. రాజు, శీలం భాస్కర్, శేఖర్, సామ్రాట్ ఇందుమతి,అఖిల్, సురభి, అపూర్వ, మౌనిక తదితరులు పాల్గొన్నారు.

ముప్కాల్ : తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో మండల కేంద్రంలో నిర్వహించిన సావిత్రిబాయి పూలే జయంతి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి దాసరి మూర్తి హాజరైనట్లు మండల బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు గోపి రాము తెలిపారు. సావిత్రిబాయి పూలే జయంతి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళ్లు అర్పించారు. కార్యక్రమంలో ముప్కాల్ మండల బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు గోపి రాము, ఉపాధ్యక్షులు బొంబాయి రాజు, సైన రఘు, దేవరాజు, మానేం రాకేష్, లింబాద్రి, బ్రహ్మదండి వెంకటి, విద్యాసాగర్, జక్కుల ప్రవీణ్, భోగ నరేందర్, రతన్ పాల్గొన్నారు.

డిచ్‌పల్లి : తెలంగాణ యూనివర్సిటీలోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల మినీ సెమినార్ హాల్లో ఉమెన్స్ సెల్ డైరెక్టర్ డాక్టర్ భ్రమరాంబిక అధ్యక్షతన ఉమెన్ టీచర్స్‌డే నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ డాక్టర్ సిహెచ్ ఆరతి పాల్గొని మాట్లాడుతూ.. 19వ శతాబ్దం పూర్వార్ధంలోనే మహిళా విద్య ప్రాధాన్యతను గుర్తించి విద్య విస్తరించడం కోసం కృషి చేసిన వారిలో సావిత్రిబాయి పూలే మొదటి సామాజిక విప్లవ కారిని అని కొనియాడారు. మహిళలు విద్యారంగంలో ముందుంటే ఆ సమాజం శాస్త్రీయంగా, ఆర్థికంగా, సామాజికంగా ముందుంటుందని సావిత్రి బాయి పూలే మహిళా విద్యాలయాలు ప్రారంభించారని కొని ఆడారు. ఆర్ట్స్ డీన్ ప్రొఫెసర్ లావణ్య మాట్లాడుతూ ప్రభుత్వం సావిత్రిబాయి పూలే జయంతిని ఉమెన్స్ టీచర్స్ డేగ ప్రకటించడం ఆనందకరమైన విషయమని తెలిపారు. మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా రాష్ట్రప్రభుత్వం ప్రకటించంతో వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ డాక్టర్ టి యాదగిరి రావు, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ డాక్టర్ ఎం.యాదగిరి మహిళా అధ్యాపకులకు శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో ప్రొఫెసర్లు కైసర్ మహమ్మద్, డాక్టర్ నందిని, డాక్టర్ స్రవంతి, డాక్టర్ శాంతాబాయి, డాక్టర్ పార్వతి, డాక్టర్ రాజేశ్వరి, డాక్టర్ సమత, డాక్టర్ గుల్ ఏ రానా, సూపరింటెండెంట్ ఉమారాణి, బోధన బోధనేతర సిబ్బంది, పరిశోధక విద్యార్థులు పాల్గొన్నారు.


నిజామాబాద్ సిటీ: ఉపాధ్యాయులను సన్మానించిన అధికారులు


కంఠేశ్వర్: ఐద్వా ఆధ్వర్యంలో...

ఆదర్శపాఠశాలలో..

డిచ్‌పల్లి ఆదర్శ పాఠశాలలో మహిళా టీచర్లకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ డాక్టర్ పి దశరథ్ మాట్లాడుతూ దేశానికి మొదటి ఉపాధ్యాయురాలు సావిత్రి బాయి పూలే అని, ఆమె చరిత్రను ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలని, ఆమె చేసిన సేవలను కొనియడారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మెండోర : మండలంలోని బుస్సాపూర్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, పోచంపాడ్ జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల, పోచంపాడ్ బాలుర గురుకుల పాఠశాలలో సావిత్రిబాయి పూలే చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులు అర్పించారు. బుస్సాపూర్ ఉపాధ్యాయులు మాట్లాడుతూ.. సావిత్రిబాయి పూలే మహిళా విద్య కోసం చేసిన కృషిని విద్యార్థులకు తెలిపారు. అనంతరం ఉపాధ్యాయురాలు కవితను విద్యార్థులు శాలువాతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో టిఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు రమేష్, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

బాల్కొండ : మండల పరిధిలోని చిట్టాపూర్ గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలల వేసి నివాళులర్పించారు. విద్యార్థులకు సావిత్రిబాయి పూలే గురించి ఉపన్యాస పోటీలను నిర్వహించారు. అనంతరం జరిగిన సభా కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ సావిత్రిబాయి జీవిత విశేషాలు విద్యార్థులకు వివరించారు.

మండల కేంద్రంలోని విద్యా వనరుల కేంద్రంలో సావిత్రిబాయి పూలే జయంతిని నిర్వహించారు. సాంఘిక సమానత్వం కోసం జీవితాంతం కృషి చేసిన ధీరవనిత సావిత్రిబాయి అని తెలిపారు. ఆమె జయంతిని పురష్కరించుకొని జాతీయ మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా జరుపుకోవడం చాలా ఆనందంగా ఉందని మండల విద్యాధికారి బట్టు రాజేశ్వర్ అన్నారు. మహిళా విద్యకు ప్రాధాన్యం కల్పించారని, అణచివేతకు గురైన వర్గాలకు న్యాయం అందించేందుకు జీవితాన్ని అర్పించారని కొనియాడారు. లింగ వివక్ష, కుల అసమానతలపై ఆమె చేసిన పోరాటం ప్రతి ఒక్కరికి స్ఫూర్తిదాయకమన్నారు. కార్యక్రమంలో జిల్లా పీఆర్టీయూ అధ్యక్షులు పొద్దుటూరు మోహన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి గంగోనె కిషన్, బాల్కొండ మండల బాల్కొండ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు శ్రీనివాస్, ప్రతాప్రెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

బాల్కొండ మండల కేంద్రంలోని శాంభవి హైస్కూల్లో సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ బొట్ల మధుసూదన్ రాజు మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే నిరుపేద కుటుంబంలో జన్మించి ఆమె 9వ ఏట జ్యోతిబాఫూలేతో వివాహం చేసుకున్నారని, ఈయన సావిత్రిబాయికి మొదటి గురువు కావడంతో ఇద్దరు కలసి పాఠశాలలు ఏర్పాటు చేశారని అన్నారు. కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ బొట్ల మధుసూదన్ రాజు, కరస్పాండెంట్ బొట్ల రవీన్ ప్రసాద్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మాక్లూర్ : మండలంలోని మామిడిపల్లి గ్రామంలోని అంబేద్కర్ సంఘం అధ్యక్షులు తెడ్డు శేఖర్ ఆధ్వర్యంలో సావిత్రీబాయి పూలే చిత్రపటానికి పూల మల వేసి నివాళ్లు అర్పించారు. ఆమె అడుగు జాడల్లో అందరూ నడవాలని, ఆమె ఆశయ సాధనకు కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం కార్యదర్శి డిసి గంగాధర్, గౌరవ అధ్యక్షులు తలారి రాములు, సభ్యులు పాల్గొన్నారు.

కమ్మర్‌పల్లి : సావిత్రిబాయి పూలే జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకొని విద్యార్థినిలు ఉన్నత విద్యావంతులుగా తయారు కావాలని, నివసించే ఇంటి చుట్టుపక్కల ఉన్న నిరక్షరాస్యులను గుర్తించి చదువు నేర్పాలని మండల విద్యాశాఖ అధికారి ఆంధ్రయ్య అన్నారు. శుక్రవారం హాస కొత్తూర్ గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో స్థానిక ఉన్నత పాఠశాలలో మహిళా ఉపాధ్యాయ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఎంఈఓ ఆంధ్రయ్య, పంచాయతీ కార్యదర్శి నరసయ్య, ప్రధానోపాధ్యాయులు కృష్ణకుమార్‌లు సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పాఠశాలలో పనిచేస్తున్న మహిళా ఉపాధ్యాయురాలు జయంతి, ఫిజికల్ డైరెక్టర్ మాధురి లను గ్రామ పంచాయతీ పాఠశాల ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎంఈఓ ఆంధ్రయ్య మాట్లాడుతూ.. సావిత్రిబాయి పూలే జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకొని విద్యార్థినిలు ఉన్నత విద్యావంతులుగా తయారు కావాలన్నారు. కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సిబ్బంది, పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

జక్రాన్‌పల్లి : దళితుల కొరకు పాఠశాలు ఏర్పాటుచేసిన సావిత్రిబాయి, విద్యను బోధించారని హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు లింగన్న అన్నారు. మండల కేంద్రంలోని హైస్కూల్లో సావిత్రిబాయి జయంతి సందర్భంగా మహిళా ఉపాధ్యాయులకు సన్మానం శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ.. స్వాతంత్రం రాకపూర్వం తన భర్త జ్యోతి రావు పూలె ప్రోత్సహంతో విద్య నేర్చుకోని బడుగు బలహీన వర్గాలకు విద్య అందించిన మహనీయురాలు అన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో..

కంఠేశ్వర్ : సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా స్థానిక ఐటిఐ గ్రౌండ్‌లో గల సావిత్రిబాయి పూలే విగ్రహానికి బీసీ సంఘాల నాయకులు పూల మాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా బొబ్బిలి నరసయ్య, అన్నగౌడ్ నారాగౌడ్, కొయ్యాడ నరసింహులుగౌడ్ మాట్లాడుతూ.. భారతదేశ మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే అన్నారు. వారి ఆశయ సాధన కోసం బీసీ సంఘాలన్ని సమిష్టిగా ఏకం కావాలని సామాజిక న్యాయం కోసం ఉద్యమించాలని తెలిపారు. కార్యక్రమంలో ప్రవీణ్ కుమార్, శ్రీరాంగౌడ్, రాజగౌడ్, కపిల్ పవర్, నవతే ప్రతాప్, మురళి, శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో..

నిజామాబాద్ జిల్లా కేంద్రంలో కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కొండ గంగాధర్ మాట్లాడుతూ.. చదువు లేని కాలంలో తన భర్తని మొదటి గురువుగా ఎన్నుకొని చదువు నేర్చుకుని మహిళలందరికీ చదువు చెప్పిన మొదటి ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే అని అన్నారు.

యుఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో..

యుఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు నిర్వహించారు. నగర కార్యదర్శి పోషమైన మహేష్ అధ్యక్షతన జిల్లా కేంద్రంలోని స్థానిక ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో సావిత్రిబాయి చిత్రపటానికి పూలమాలలు వేసి, వ్యాసరచన పోటీ నిర్వహించారు. గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో యూఎస్ఎఫ్ఐ నగర కమిటీ అధ్యక్షులు గణేష్, నగర సహాయ కార్యదర్శులు బాబురావు, వేణు నగర కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

మహిళలు సావిత్రిబాయి స్ఫూర్తితో ముందుకెళ్లాలి

నిజాంసాగర్ : మహిళలు సావిత్రిబాయి పూలే స్ఫూర్తితో ముందుకెళ్లాలని నిజాంసాగర్ మండల విద్యాధికారి తిరుపతిరెడ్డి అన్నారు. శుక్రవారం కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో సావిత్రిబాయి పూలే 194వ జయంతి ఉత్సవాలను పురస్కరించుకుని సావిత్రిబాయి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. మహిళా టీచర్లకు పాఠశాలలో సన్మానించినట్టు ఆయన అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... సావిత్రిబాయి పూలేను విద్యార్థినులు, మహిళలు, యువత ఆదర్శంగా తీసుకొని చదువులోని జీవితంలోని ఎదురయ్యే సమస్యలపై పోరాడాలని ఆయన సూచించారు. సావిత్రిబాయి పూలే దృఢ సంకల్పంతో స్వయంగా మహిళల కోసం పాఠశాలను స్థాపించిందని ఆయన అన్నారు. కార్యక్రమంలో మహమ్మద్‌నగర్ మండల విద్యాధికారి అమర్ సింగ్, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.